

## రూ.7కోట్లతో పెద్దగట్టు జాతర అభివృద్ధి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 20, డిసెంబర్ 2022 16 పేజీలు







### మార్చి 15 నుండి ఇంటర్మీడియట్

# వార్షిక పరీక్షలు

## ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు



**నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు 2023, మార్చి 15 నుండి నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 15న ప్రథమ సంవత్సరం తెలుగు, 16న ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష నిర్వహించనున్నారు. 17న ఇంగ్లీష్ -1, 18న ఇంగ్లీష్ పేపర్ - 2, 20న, గణితం పేపర్ - 1ఎ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 21న గణితం పేపర్ - 2ఎ, బోటనీ పేపర్ - 2, పొలిటికల్ సైన్స్ పేపర్ - 2, 23న గణితం పేపర్ - 1బి, జువాలజి పేపర్ -1, హిస్టరీ పేపర్ - 1, 24న గణితం పేపర్-2బి, జువాలజి పేపర్-2, హిస్టరీ - 2, 25న ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్ - 1, 27న ఫిజిక్స్-2, ఎకనామిక్స్ పేపర్ - 2, 28న కెమి స్ట్రీ పేపర్ - 1, కామర్స్ పేపర్ - 1, 29న కెమిస్ట్రీ పేపర్ - 2, కామర్స్ పేపర్ - 2 నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రోజుకొక పరీక్ష చొప్పున నిర్వహించనున్నారు. జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు 2023, ఫిబ్రవరి 15 ను ండి మార్చి 2 వరకు నిర్వహించనున్నట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూ పరీక్ష 2023, మార్చి 4న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిం చనున్నా రు. ఎన్వి రాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీ క్ష మార్చి 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు ఉ త్తర్వుల్లో పే ర్కొన్నారు.




2 లో..

**ఒక్కో రైతు వేదిక నిర్వహణకు నెలకు రూ. 9 వేలు**
**ఐదు నెలల నిర్వహణ ఖర్చులు మంజూరు చేసిన ప్రభుత్వం**
**మండలానికి రూ. 2.25 లక్షలు మంజూరు**

### రైతు వేదికల నిర్వహణకు

# నిధులొచ్చాయ్

రైతు వేదికల నిర్వహణకు ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వకపోవడంతో ఇవి కొంత కాలంగా వినియోగానికి దూరంగా ఉన్నాయి. రైతు వేదికలను సక్రమంగా స ద్వినియోగం చేసుకునేం దుకు వాటి నిర్వహణకు నెలకు రూ. 9 వేలు చొప్పున ప్రభుత్వం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి నిధులు మంజూరు చేసింది. చిట్యాల మండలంలో రైతు వేదికలకు నిర్వహణ ఖర్చులకు నిధులు మంజూరైన నేపథ్యంలో ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

**చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**
రైతులను సమన్వయపరచి సమస్యలను పరిష్కరించుకునేందుకు వ్యవసాయశాఖ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేసింది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైతు వేదికలను నిర్మించింది. క్షేత్ర స్థాయి సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయి

### హిందూ, ముస్లిం మతసామరస్యానికి

# ప్రతీక

## హజ్రత్ ఖాజా నసీరోద్దీన్ బాబా దర్గా

**ఈ నెల 23, 24న ఉర్సు ఉత్సవాలు**
**అర్వపల్లి పోలీస్ స్టేషన్ నుండి దర్గా వరకు గంధం ఊరేగింపు**

**అర్వపల్లి, ప్రభాతవార్త**
అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం జాతీయ రహ దారిలో పెద్దగుట్టల పరిసరాలలో ఆహ్లాదకరమైన ప్రాంతంలో హిందూ, ముస్లిం మతసామరస్యానికి ప్రతీకగా హజ్రత్ ఖాజా నసిరుద్దీన్ బాబా దర్గా విరాజిల్లుతుంది. కొలిచిన వారికి కొంగు బంగారమై దర్గా ప్రతి శుక్రవారం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 23, 24 తేదీలలో ఉర్సు ఉత్సవాల ప్రారంభం దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 600 సంవత్సరాల కిందట దర్గా నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. తెలంగాణ రాష్ట్రష నలుమూలల నుండి అధిక సంఖ్యలోభక్తులు ఈ ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ప్రత్యేక ప్రార్థనలు చేస్తే రోగాలు మానసిక జబ్బు లు నయ అవుతాయని నమ్మకం. రోజుల తర బడి ఇక్కడ ఉండి ప్రార్థనలు చేస్తుంటారు.
దర్గాకు వెళ్లే దారిలో వస్తుంటే ఊట బావి (చెలిమి బావి) ప్రత్యేకమైనది. ఈ బావిలో నీళ్లతో స్నానం చేస్తే రోగాలు నయం అవు తావని భక్తుల నమ్మకం.



2 లో..



## విద్యార్థుల సామర్థ్యం పెరిగే విధంగా బోధించాలి

2లో...

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
పాఠశాల విద్యార్థుల సామర్థ్యం పెరిగే విధంగా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మంధిరంలో జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు కమ్యూనిటీ యూత్ బిఏ, బిఈడి, ఎంబిఏ విద్యార్థుల ద్వారా బోధన కల్పించేందుకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసర్చ్ కమిటి ఆద్వర్యంలో భారత్ దేకో స్వచ్ఛంద

## హిందూ, ముస్లిం మతసామరస్యానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి..)

**23, 24 తేదీలలో ఉర్సు ఉత్సవాలు:**

ఈ నెల 23,24 తేదీలలో హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహించబడునున్నాయి. 23న గంధం ఊరేగింపు,రాత్రికి కవాలి కార్యక్రమం, 24న దీపారాధన కార్యక్రమాలునిర్వహిస్తారు. రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా ఉర్సు ఉత్స వాలు జరుగుతాయి. అర్వపల్లి పోలీస్ స్టేషన్ లో గంధంకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా దర్గాకు చేరుకుంటారు. ఈ ఆనవాయితీ గా జరుగుతుంది. ఈ గంధం ఊరేగింపులో ప్రజాప్రతినిధులు, అధికారులు పోలీసులు పాల్గొంటారు. పోలీస్ స్టేషన్ నుండి దర్గా వరకు ఊరేగింపుకు ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. తీసుకొచ్చిన గంధాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడమే కాక భారీ బందొబస్తు నిర్వహిస్తారు. రెండు సంవత్సరాలలో కరోనా నేపథ్యంలో ఉర్సు ఉత్సవాలు మామూలుగా నిర్వహించారు. ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాగారం సిఐ రాజేష్, అర్వపల్లి ఎస్సై అంజిరెడ్డిలు పోలీస్ బందొబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది వేలాదిమంది భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, భక్తులకు ఇబ్బందులు జరగకుండా భారీ బందొబస్తును ఏర్పాటు చేయనున్నారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి: నిర్వాహకులు**

హజ్రత్ ఖజా నసీరుద్దీన్ బాబా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వాక్ బోర్డ్ అధికారులు, నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు చేశారు. జాజిరెడ్డిగూడెం రోడ్డు నుండి దర్గాకు వెళ్లే రోడ్డు మరమ్మతులు చేశారు. భక్తుల కోసం టాయిలెట్లు, స్నానపు గదులను నిర్మించారు.

## రైతు వేదికల నిర్వహణకు నిధులొచ్చాయ్

(మొదటి పేజీ తరువాయి..)

రైతుబంధు సంఘాలను ఏర్పాటు చేసి రైతులను భాగస్వామ్యం చేసింది. దీంతో రైతులంతా అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ సంబంధిత సమావేశాలు కార్యక్రమాలను నిర్వహించేందుకు రైతు వేదికలను ఉపయోగించుకోవాల్సి ఉంది. ఇందుకోసం రైతు బంధు మండల భాద్యుడికి ప్రత్యేక గదిని, సామాన్లు సమకూర్చింది. ఆయా కార్యాలయాల్లో విస్తరణాధికారులు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూట గంటసేపు రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉండాలని, అనంతరం క్షేత్ర స్థాయిలో పంటల సందర్శనకు వెళ్లాలనే ఆదేశాలున్నాయి. రైతు వేదికల నిర్వహణకు ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వకపోవడంతో ఇవి కొంత కాలంగా వినియోగానికి దూరంగా ఉన్నాయి. రైతు వేదికలను సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు వాటి నిర్వహణకు నెలకు రూ. 9 వేలు చొప్పున ప్రభుత్వం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి నిధులు మంజూరు చేసింది. దీంతో చిట్యాల మండలంలోని రైతు వేదికలకు నిర్వహణ ఖర్చులకు నిధులు మంజూరైన నేపథ్యంలో ప్రభాతవార్త ప్రతినిధి ప్రత్యేక కథనం.

**నెలకు రూ. 9 వేల చొప్పున విడుదల...**

మండలంలోని మున్సిపాలిటీ, 18 రెవిన్యూ గ్రామాలకు గాను మొత్తం ఐదు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. గుండ్రాంపల్లి, వెలిమనేడు, చిన్నకాపర్తి, ఉరుమడ్ల. చిట్యాల మున్సిపాలిటీలలో ఒక్కో క్లస్టరుగా విభజించారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నెలకు రూ. 9 వేలు చొప్పున గడిచిన ఐదు నెలలకు గాను రూ. 45 వేలను ప్రభుత్వం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయానికి జమ చేసింది. ఈ నిధులను క్లస్టర్ వారీగా విడుదల చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రైతు వేదికల పేరిట బ్యాంకులో పొదుపు ఖాతాలను తెరచి వాటిని ఉన్నతాధికారులకు పంపించారు. ఆ ఖాతాల్లో జమ చేయడానికి అధికారులు విస్తరణాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఇక నుండి వేదికల నిర్వహణ మరింత సమర్ధవంతంగా జరుగుతుందని అనుకుంటున్నారు.

**నిధుల ఖర్చు ఇలా చేయాలి...**

ఈ నిధులను రైతువేదికలకు ఇంటర్నెట్ బిల్లులు, ఊడ్చేవారికి జీతాలు, కరెంట్ బిల్లుల చెల్లింపు వంటి అవసరాలకు వెచ్చించాలి. శాస్త్రవేత్తలతో ముఖా-ముఖి, రైతుల సందర్శన యాత్రలకు సంబంధించిన ఫోటోలు ముద్రణ తదితరాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి. చిట్యాల**



ఒక్కో రైతువేదిక నిర్వహణకు రూ. 45 వేలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుతో రైతు వేదికలు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహించేందుకు విస్తరణాధికారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం. రెండు, మూడు రోజుల్లో ఖాతాల్లో పడనున్నాయి. వీటిని నిబంధనల మేరకు ఖర్చు చేస్తాం.

## 28న భద్రాద్రి రాముడి దర్శనార్ధం రానున్న భారత రాష్ట్రపతి

**-ఏర్పాట్లులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలి**

**-ఏర్పాట్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ డా.వినీత్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఈనెల 28న భారత రాష్ట్రపతి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానముకు విచ్చేయుచున్నందున దానికి సంబంధించిన ఏర్పాట్లు చాలా పకడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు



చేస్తున్న సౌకర్యాలపై జిల్లా ఎస్పీ వినీత్‌తో కలిసి అలధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా బిపిఎల్ గెస్ట్ హౌస్‌ను, బిపిఎల్‌లోని పాఠశాల ఆవరణలోని హెలిపాడ్ గ్రౌండ్‌ను పరిశీలించి అనంతరం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుకొని భారత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను చూసిన అనంతరం చుట్టూ కార్పెట్లను వేయించాలని, చలువ పందిళ్లకు సంబంధించిన శ్యామ్యానాలను అందంగా అమర్చాలని దేవస్థానంలోని ఖాళీ ప్రదేశాల చుట్టూ భారీకేడ్లను నిర్మించాలని అన్నారు. రాష్ట్రపతి దర్శనం చేసుకుని పరిసరాల చుట్టూ పచ్చ రకం కార్పెట్లు అమర్చాలని దేవస్థానంలోని ఖాళీ ప్రదేశాల చుట్టూ భారీ కేడ్లను నిర్మించాలని అన్నారు. రాష్ట్రపతి వెంట వచ్చే సెక్యూరిటీ సిబ్బంది సూచనల మేరకు దర్శనంకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఏర్పాట్ల విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయకూడదని, ఈనెల 23 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సంబంధిత అధికారులు చేస్తున్న ఏర్పాట్లను దేవస్థానం ఈవో దగ్గరుండి చూసుకోవాలని, అలాగే ప్రసాదం ఆవిష్కరణకు సంబంధించిన శిలాఫలకం చాలా అందంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆవిష్కరణ అయ్యేవిధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం టొబాకో బోర్డులోని హెలిపాడ్ పరిశీలించి సంబంధిత అధికారులను తగిన సూచనలు ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకొని రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రోహిత్‌రాజ్, జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకుమారి, దేవస్థానం ఈవో శివాజీ, ఈఈఆర్ అండ్ బి భీమ్లాల్, ఓఎస్‌డి సాయిమనోహర్, డిడి ఏవియేషన్ వినయ్, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దేవస్థానం డీఈ రవీరందర్, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, వైద్యశాఖ సమన్వయ అధికారి రవిబాబు, టౌన్ సీఐ నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల సామర్థ్యం పెరిగే విధంగా బోధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సంస్థ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ యూత్ సామరా ్థ్యలను ఇందులో వినియోగించుకుని వారి ద్వారా పిల్లలకు విద్యాబోధన చేయడం దీని ఉదే ్దశ్యం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ యూత్ బిఏ, బిఈడి, ఎంఏ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1వ తరగతి నుండి 5వ తరగతి స్థాయి పాఠశాల విద్యార్థుల్లో అబ్యాసన సామర్థ్యం పెరిగే విధంగా తొలిమెట్టు కార్యక్రమం పొందుపర్చిన గైడెన్స్ ప్రకారం బోధన చేసేందుకు శిక్షణ అందించడం జరుగుతుందని ఇందులో బాగస్వామ ్యం అవుతున్నందుకు అభినందన తెలుపుతునా ్ననని ఈ కార్యక్రమం ఇంటర్న్‌షిప్‌గా పరిగణించి జిల్లా యంత్రాంగం తరపున సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. వారంలో రెండు రోజుల పాటు పాఠశాలలో విద్యాబోధన చేయాలని ప్రతీ తరగతికి కొన్ని సామర్ధ్యాలు ఉంటాయని, బిగ్గరగా చదివించడం, తెలుగులో చదవడం, రాయడం, ఎన్ని చదవాలి, ఎలా రాయాలి, వాటిని ఎలా అవగాహన చేసుకోవాలో, అవగాహన చేసుకున్న తర్వాత తిరిగి చెప్పేలా, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, బాగాహారం లాంటి చతుర్విద ప్రక్రియల్లో పిల్లల సామర్ధ్యం పెరిగేలా చూడడం ముఖ్యమన్నారు. ప్రతీ తరగతికి తగిన సమార్ధ్యాన్ని పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పిల్లల సామర్ధ్యం వచ్చాక వేరొక పాఠానికి వెళ్లాలని వారి సామర్ధ్యాలపై దృష్టిపెట్టి రాణించేలా చూడాలని బోదనోపకరణలు వాడాలని వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బారత్ దేకో కోఆర్డినేటర్ అభిజిత్, రోమిల, మాస్టర్ ట్రైనర్ అనీల్, కమ్యూనిటి బిఏ, బిఈడి, ఎంబిఏ విద్యార్థులకు శిక్షణ అందించారు. విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు అండాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయానికి నాలుగు వెండి ప్రమిదల బహుకరణ

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి సోమవారం 4 వెండి ప్రమిదలను దాత శ్రీనివాసరావు ఉమామహేశ్వరి దంపతులు అందజేశారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అర్చక స్వామి మాధవాచార్యులకు అధికారుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాన్‌టీచింగ్ అభ్యర్థులకు కంప్యూటర్ టెస్ట్ ఆధారంగ ప్రత్యేక టెస్ట్ విజయవంతం

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సంబంధించిన రిక్రూట్మెంట్ కంప్యూటర్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రత్యేక టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఆర్సిఓ గురుకులం ఇంచార్జ్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం వైటిసీలో ఈఎంఆర్‌ఎస్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమానికి ఆయన పాల్గొని కంప్యూటర్ ద్వారా టెస్టింగ్ నిర్వహిస్తున్న అభ్యర్థులకు సూచనలు సలహాలు ఇస్తూ ఏంఆర్‌ఎస్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ సెక్రటరీ అసిస్టెంట్లను కంప్యూటర్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, అందుకు అభ్యర్థులు ఎటువంటి భయాన్ని మనసులో పెట్టుకోకుండా కంప్యూటర్ టెస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఈ పరీక్షను మేధాశక్తిని ఉపయోగించి పరీక్షలు రాసి ఈ పోస్టులలో నియామకం అయ్యేలా కృషి చేయాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. కంప్యూటర్ టెస్ట్ పరీక్ష ఎస్ఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున్న అభ్యర్థులకు ఏమైనా సందేహాఉల ఉంటే వారి యొక్క సిబ్బంది ద్వారా తెలుసుకొని ఈ యొక్క స్క్రీనింగ్ టెస్ట్ చాలా జాగ్రత్తగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం నరేందర్, స్టాటిస్టికల్ విభాగం సిబ్బంది రాజేష్, రామ్‌కుమార్, స్క్రీనంగ్ టెస్ట్‌కు సంబంధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.



## సిమెంట్ బెంచీల బహుకరణ

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



రోటరీ క్లబ్ బువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో యాదగిరి గుట్ట పట్టణంలో గంగసాని పల్లిలీ రోడ్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద, బుచ్చిదాసు ఆశ్రమంలో, యాదగిరిగుట్ట దేవ స్థానం వారి సత్యనారాయణ వ్రత మండపం వద్ద డా. పద్మజ సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ, హైద రాబాద్ వారి సౌజన్యంతో భక్తుల సౌకర్యార్థం (18) సిమెంట్ బెంచీలను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ పకీరు కొండల్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట అధ్యక్షులు దీకొండ వెంకటేష్, కార్యదర్శి చిత్తర్ల బాలయ్య, కోశాధికారి బేలిదే అశోక్ గుప్తలు మాట్లాడుతూ భక్తుల అవసరాల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా తెలిపారు.

## సాంప్రదాయంగా శ్రీ స్వామివారి జన్మనక్షత్రం సాతి వేడుకలు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం పాత గుట్టలో సోమవారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి వేడుకలను ఏకాదశి సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఘనంగా నిర్వ హించారు. ఆలయ ఈవో గీత ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహాచార్యులు ఇతర అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమాలు నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఉద్యో గులు పాల్గొన్నారు. సోమవారం వివిధ కైంకర్యాల ద్వారా దేవస్థానానికి 24 లక్షల 66 వేల 376 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రథమ బహుమతి పొందిన నమిల విద్యార్థిని

*రాజపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని బోయిన కనక లక్ష్మి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో గణిత విభాగంలో మొదటి బహుమతి దక్కించుకుంది. ఈ సందర్భంగా కనకలక్ష్మి నీ మె మొంటో ప్రశంసా పత్రంతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఇతర ఉపాధ్యాయ బృందం కనక లక్ష్మిని అభినందించారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

*రాజపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ఇటీవల మరణించిన మాపు గోపయ్య కుటుంబానికి సోమవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల సన్న బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్డ శ్రీకాంత్ సీనియర్ నాయకులు గోపగోని బాలయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు కోటోజు శ్రీనివాసు మర్ల సిద్దేశ్వర్ వెంకటేష్ గౌడ్ మాపు భాస్కర్ యువజన నాయకులు జక్కుల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## రఘునాథపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

*రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*





రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో వేకువజామున ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో తిరుప్పావై పర్వాలు వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో కొనసాగాయి శ్రీ స్వామివారి గర్భా లయంలో వేంచేపు చేసిన శ్రీ గోదా రంగనాథ స్వామివారిని అష్టోత్తర శతనామాలు అర్చనలు నిర్వహించి తిరుప్పావై పాటించారు. ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు అమ్మవారిని శ్రీ రంగనాథుని కొలుస్తూ తిరుప్పావై పాశుర పఠనం చేసి నాలుగవ పాశుర విశిష్టతను అర్థాన్ని భక్తులకు తెలిపారు. ఆండాళ్ తల్లి ఈ నాలుగవ పాశురంలో వరుణ దేవుని వాన వర్షం కురి పించమని ప్రార్థిస్తుంది భగవంతుని నమ్మి సంకల్పించుకున్న భక్తులకు పంచభూతాలు ప్రకృతి భక్తుని ఆధీనంలో ఉంటాయని ఆ తల్లి చెబుతుంది. వరుణ దేవా వర్షాన్ని కురిపించు శ్రీమన్నారాయణుడి చేతిలో ఉన్న సుదర్శనము లాగా గర్జించి శంఖం లాగా మెరుస్తూ కుండ పోతగా రాముని బాణముల వలె విరామము లేకుండా వర్షాన్ని కురిపించు అని ఆ అమ్మవారు వరుణునికి ప్రార్థన శాసనం చేస్తుంది అని నాల్గవ పాశుర అర్థాన్ని భక్తులకు వివరించారు మహిళలు భక్తులు అమ్మవారిని కొలుస్తూ పాశుర పఠనం చేసి మంగళ హారతులు సమర్పణ చేస్తూ మంగళ నీరాజనాలు పాడారు మహిళల మంగళ హారతులతో గోవింద నామస్మరణతో భజనలతో ఆలయం లో భక్తులందరూ భక్తి పరవశంతో అమ్మవారి సేవలో తరించారు. ఆలయ అర్చకులు శ్రీ కృష్ణ మాచార్యులు శ్రీ గోదాదేవి అమ్మవారికి కట్టే పొంగలి ప్రసాదాలను నివేదన చేసి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురంతో పాటు గౌరాయపల్లి సాదివెల్లి చిన్న గౌరాయపల్లి గ్రామాల నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇండ్లు మంజూరు చేయాలి - సీపీఎం

*ఆలేరు టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇల్లు మంజూరు చేయాలని మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. సోమవారం సిపిఎం మండల కమిటీ అధ్యర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు, మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇవ్వాలని,వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి ఇండ్లు , ప్రభుత్వం గత ఏనిమిది సంవత్సరాలుగా వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం మంజూరు చేయలేదని, ఇళ్ల స్థలాలు ఉండి, అర్హులైన పేదలకు 3 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, అలాగే ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులను గ్రామ లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గ నవీన్, మండల కమిటీ సభ్యులు సంగీ రాజు, నిడిగొండ వాలి, కోల సదా నందం, శ్రీనివాస్, రంగయ్య,అనిల్, ఉప్పలయ్యా, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## జైహింద్ రెడ్డి లేని లోటు పార్టీకి తీరని లోటు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



బీజేపీ మండల మాజీ అధ్యక్షులు పశ్య జైహింద్ రెడ్డి లేని లోటు పార్టీకి,కుటుంబానికి తీరని లోటని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగుల పాటి అన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జైహింద్ రెడ్డి సంతాప సభకు హాజరైన ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి మాట్లాడారు పార్టీ అభివృద్ధికి పట్టుదలతో పనిచేసేవారని గత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అన్నారం ఉమ్మడి సర్పంచులను గెలిపించేందుకు ఎంతో కృషి చేశారని వారు పార్టీలు మారిన తాను పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు,నియోజకవర్గ ఇంచార్జ్ కర్నాటి కిషన్,నాయకులు ఏనుగు అమృతారెడ్డి,నకిరేకంటి వెంకన్న,పశ్య రాజేష్ రెడ్డి, బొలిశెట్టి బిక్షమయ్య,గజేల్ల ధర్మారెడ్డి,దింతగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి : ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్

*అర్వపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జేరిపోతుల లక్ష్మణ్ నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈదునూరి సంతోష్ ముదిరాజ్, కుంచమర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లం రాజు యాదవ్, స్వాములు శీను,వెంకన్న, యాదగిరి, రంజిత్,మహేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న జడ్పిటిసి

*అర్వపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో జేరిపోతుల లక్ష్మణ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండ గాని సోమేశ్ గౌడ్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, స్థానిక సర్పంచ్ బైరబోయిన సునిత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, కాపా వెంకటేశ్వరరావు, సెల్ మండల అధ్యక్షుడు పొట్టేపాక సైదులు, మాజీ ఎంపీటీసీ రేఖల సైదులు, బైరబోయిన పెద్దులు,తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

*నాగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మండపానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసిన పశు వైద్యశాల పల్లె ప్రకృతి వనం స్మశాన వాటికలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. గత ప్రభుత్వాలు పాలకులు చేయలేని పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపిస్తున్నారని కొని



యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ అంబయ్య చిల్లర చంద్రమౌళి సర్పంచ్ బోయిని శోభ లింగమలు, ఈదుల కిరణ్ వడ్డే పరశురాములు ఇరేటి స్వప్న అంజి ఆలయ కమిటీ చైర్మన్ పోతులూరి చారి రమాదేవి తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రధానమంత్రి కావాలని అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిణీ

*నూతనకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కెసిఆర్ దేశ ప్రధాని కావాలని మూడవసారి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ నెంబర్ ఆలీ అబ్బాస్ జాకీర్ రాజస్థాన్ రాష్ట్రంలోని ఆజ్మీర్ దర్గాకు చాదర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పీటిసి కందాల దామోదర్ రెడ్డి ఎంపీటీసీ టు పన్నాల రమ మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ నాయకులు ప్రశాంత్ మల్లారెడ్డి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న ఏవోపై చర్యలు తీసుకోవాలి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న తనను బెదిరింపులకు గురిచేస్తున్న మండల వ్యవసాయ అధికారి క్రిష్ణ సందీప్‌పై చర్యలు తీసుకోవాలని వివోఏ పేర్ల గణేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం ఐకెపి కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాజిపురం, అనంతారం, దోసపహాడ్ గ్రామాల నుండి సన్న రకం దాన్యం వస్తే వాటిని తేమ శాతం చూసి కొనుగోలు చేస్తుండగా నీవు



ఎందుకు కొనుగోలు చేస్తున్నావు, నీ సెంటర్, మూసివేస్తా, నీ సంగతి చూస్తా, నీ ఉద్యోగం ఊడదీస్తా అని బెదిరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేను సెంటర్ విధి నిర్వహణను క్రమ పద్ధతి పాటించి ధాన్యం ఎగుమతులు ఎప్పటికప్పుడు వేస్తూ రైతులకు మేలు చేస్తుంటే నన్ను బెదిరించడం ఎంతవరకు న్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## దళిత బంధు పంపిణీలు రాజకీయం చేయవద్దు

*నూతనకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం డబల్ బెడ్ రూమ్ ఇల్లులు పార్టీ కార్యకర్తలకు ఇచ్చి రాజకీయంగా వాడుకోవద్దని బిజెపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ వద్ద మౌన దీక్ష చేసేందుకు వెళుతున్న బిజెపి కార్యకర్తలను నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారని అన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీలు రాజకీయం చేస్తూ నిజమైన లబ్ధిదారునికి చేరకుండా రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించడం అభివృద్ధి కుంటుపడుతుందని వారన్నారు , కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ వర్తింప చేస్తున్నామని గుర్తు చేశారు వారి వెంట బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆరో రోజు చేరిన సివిల్ సప్లై సమ్మె

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఆరో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా హమాలి యూనియన్ నాయకులు పల్లెపాక లక్ష్మయ్య మాట్లాడుతూ పెరిగిన రేట్ల జీవోను తక్షణ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీల రేట్ల పెరుగుదల జీవోను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి సివిల్ సప్లై కార్మికుల సమ్మెను విరమింపజేసి వారు న్యాయబద్ధంగా కోరుతున్న జీవోనువెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ఆరు రోజులుగా కార్మికులు నిరసనలు వ్యక్తం చేస్తున్న



ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవోను తక్షణమే అమలు చేసి కార్మికుల జీవితాలను ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎర్ర రమేష్ బొంకూరి ఎల్లయ్య బంక్ బొంకూరి రమేష్ మల్లప్ప ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ప్రేమ విందు

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఈ నెల 20న క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు మండల కేంద్రంలోని సిఎస్ఐ సెంట్ మార్చ్ చర్చి నందు ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. అదే రోజు దుస్తుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు తెలిపారు. ఈ కార్య క్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ హాజర వుతున్నట్లు తెలిపారు. కావున క్రిస్టియన్ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వ్యకసా బహిరంగ సభను విజయవంతం చేయాలి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ క్రిష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వ్యవసాయ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి మడ్డి అంజిబాబు,ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొండమీది రాములు,గుంజ వెంకటేశ్వర్లు, చిన్నపంగి నరసయ్య,బచ్చలకూరి రామ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

*మద్దిరాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన అక్కినపల్లి రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు

*రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐఎం రాజంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు లక్షల రూపాయలు ఈ మూలకు సరిపోవని కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి గారికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు కటికల రామచంద్ర తాళ్లపల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్, ఐరన్ హార్డ్వేర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

*అర్వపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో మొరిశెట్టి రామ్మూర్తికి చెందిన సిమెంట్ ఐరన్ హార్డ్వేర్ షాప్‌ను సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, మండల పార్టీ అధ్యక్షుడు గుండ గాని సోమేష్ గౌడ్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ భైర బోయిన సునీత రామలింగయ్య, కనుకు పద్మ శ్రీనివాస్, మొరిశెట్టి ఎల్లేష్,సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఐక్యంగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

*మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త*

కార్యకర్త_ల మనోభాలను దెబ్బతీసేందుకు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి కుట్రపన్నారని మండల కాంగ్రెస్ నాయకులు అవుల దేవేందర్‌రెడ్డి, గుండు నరేందర్, తకెళ్లపల్లి శ్రీనివాస్, పోలగాని వెంకటేష్‌గౌడ్‌లు అరోపించారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏరాట్టు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బైలాలో లేని విధంగా అమరేందర్‌రెడ్డి నియోజకవర్గ ఇంచార్జిగా ప్రకటించుకోవడం శోచనీయమన్నారు. లేని పదవులకు క్రియేట్ చేసుకొని కాంగ్రెస్ కార్యకర్త_లను అమోమయంలో పడుతున్నారని




విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డ అమరేందర్‌రెడ్డి అర్.కృష్ణయ్య ఓటమికి ప్రధాన భూమి పోషించాడని, నాలుగేళ్ల పాటు స్థానికంగా ఉండకుండా వెళ్లిపోయి ఇప్పుడు ఎన్నికల ముందు వచ్చి తానే నియోజకవర్గ ఇంచార్జిగా చెప్పుకోవడం సరైందికాదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని, కాంగ్రెస్‌లో చీలకలు తెచ్చేందుకే అమరేందర్‌రెడ్డి లేని పదవులు సృష్టించి కార్యకర్త_ల మనోభావాలను దెబ్బతీసు_న్నారని అరోపించారు. అమరేందర్‌రెడ్డి ప్రకటనను తీవ్రంగా ఖండిసు_న్నట్లు పేర్కొన్నారు. కార్యకర్త_లు ఐక్యమై రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, హన్మంతు, లింగయ్య, పుట్టపాక బిక్షం, జంగిలి లింగయ్యయాదవ్, శ్రీనివాస్,

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

*మిర్యాలగూడ అర్బన్, ప్రభాతవార్త*

జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజుల అధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేసు_న్న వివిధ ప్రింట్,



ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల్లు అర్డీఓకు చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయూబ్, గౌరవ అధ్యక్షులు ఖాజాహమీదొద్దీన్, రాష్ట్ర కమిటి సభ్యులు వెంకన్న, మనోజ్, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబీ ప్రకార్ మల్లేష్, బంటు వెంకటేశ్వర్లు తదితరులు

# కోదాడ పట్టణ అభివృద్ధే ప్రధాన ఎజెండా

*కోదాడ రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

పట్టణ అభివృద్దే తన ప్రధాన ఎజెండా అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 5, 14, 21, 22, 24 వార్డులలో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు తదితర మౌళిక సదుపాయాల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దిలో కోదాడ మున్సిపాలిటీకి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పట్టణాల్లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగి పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. గత ప్రభుత్వాల కాలంలో పట్టణాలన్ని మురికివాడలుగా ఉండేవన్నారు. నేడు పట్టణంలోని ఏ వార్డులోనైనా మురికి వాడలు లేవన్నారు. దశల వారీగా అన్ని వార్డులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ మున్సిపాలిటీ అభివృద్దికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలకు వచ్చే ప్రతి పైసాను ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామన్నారు. పట్టణ ప్రజలు కౌన్సిలర్ల ద్వారా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. పనులు వేగవంతంగా న్యాయం చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు. అధికారులు అభివృద్ది పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంపటి



పద్మ మధుసూదన్, మాజీ సర్పంచ్ సత్యబాబు, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, అపర్ణ వెంకట్, ఫాతిమా ఖాజా, వంటిపులి రమా శ్రీనివాస్, మైసా రమేష్, చందర్‌రావు, మేదర లలిత, గుండెల సూర్యనారాయణ, మామిడి రామారావు, షేక్ మదార్, షఫీ, కందుల కోటేశ్వరరావు, అనంతారపు బ్రహ్మం, చందు నాగేశ్వరరావు, రోజారమణి, రాయపూడి వెంకటనారాయణ, ప్రసాద్‌రెడ్డి, సతీష్, పాండు, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

*కోదాడ రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

టిఆర్‌ఎస్‌పై పూర్తి భరోసాతో పలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు టిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రవి, కాపుగల్లు మాజీ ఎంపిటిసి కర్లపూడి వీరబాబుతో పాటు 50 కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్దికి కృషి చేయాలన్నారు. కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. సిఎం కెసిఆర్ అమలు చేసు_న్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, దేవబత్తిని



సురేష్‌ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంటా శ్రీనివాసరావు, సర్పంచ్ మంచిరెడ్డి వెంకటరెడ్డి, దేవబత్తిని వెంకటనర్సయ్య, మార్తి ఉపేందర్, అనంతుల ఆంజనేయులు, పాతకొట్ల నాగేశ్వరరావు, సురేందర్‌రెడ్డి, కమల్‌రెడ్డి, రాంరెడ్డి, నారాయణరావు, ముత్తవరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న లక్ష్యాలు సాధించాలి

*నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఉత్తీర్ణులైన 8 మంది విద్యార్థులు 2022 ఎంసెట్‌లో సీట్లు సాధించారు. ప్రవేశ పరీక్షలో ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి వివిధ ట్రేడ్‌లలో ర్యాంకు సాధించిన విద్యార్థులను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సోమయ్య, లెక్చరర్లు అభినందించారు. చందు, ప్రవళిక, అజయ్, రాకేష్, సాయి సుధీర్, వి. అజయ్, మమత, వెంకటనారాయణరెడ్డి, అనే విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో సీట్లు సాధించడంతో కళాశాల ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

## టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయాలి: బంటు



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఈనెల 21న ఖమ్మం జిల్లాలో నిర్వహిసు_న్న తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగే సభకు టిడిపి నాయకులు, కార్యకర్త_లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెబోయిన శ్రీనివాస్, నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, నాగేందర్, చిలుకల వెంకన్న, మచ్చ సైదులు, మహిళ నాయకురాలు వరలక్ష్మితో పాటు రమేష్‌నాయక్, శంకర్‌రావు, రాంరెడ్డి , గోపయ్య, శ్రీకాంత్‌చారి, వెంటేష్, సైదయ్య, మహేష్ పాల్గొన్నారు.




## స్కేటింగ్‌లో బంగారు పతకం సాధించిన శత్‌మన్యు

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడ రూరల్), ప్రభాతవార్త*

స్టార్స్ రోలర్ స్కేటింగ్ అకాడమీ అధ్వర్యంలో ఈనెల 19 నుండి 15వ ఇంటర్ స్కూల్ స్టేట్ లెవల్ కాంపిటిషన్ హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలో డిసెంబర్ 19న జరిగింది. ఈ పోటీల్లో మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో విద్యనభ్యసిసు_న్న 2వ తరగతి విద్యార్థి బట్టు శత్‌మన్యు(అండర్-7)లో బంగారుపతకం సాధించాడు. బంగారు పథకం సాధించిన శత్‌మన్యును కోచ్ పెద్దయ్య, ప్రిన్సిపాల్ సురేష్, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి,డైరెక్టర్ సాయినాధ్ నాయుడులు అభినందించగా విద్యార్థి తల్లిదండ్రులు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు



వెంకటేశ్వర్లు(వెంకట్)యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## విలువ అధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన

*త్రిపురారం, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మహిళలు స్వయం సమృద్ది సాధించేందుకు గాను స్థానిక కృషివిజ్ఞాన కేంద్రం అందిసు_న్న శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంపసాగర్ కృషివిజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానిక కెవికెలో అర్యా ప్రాజెక్ట్ కింద మహిళా రైతులకు చిరుధాన్యాలతో విలువ అధారిత ఉత్పత్తు_ల తయారీపై నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అయన ప్రారంభించారు. మహిళలకు వివిధ రకాల బేకరీ ఉత్పత్తు_లు, చిరుధాన్యాలతో లడ్డు తదితర ఉత్పత్తు_లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త_లు ఎస్.పల్లవి, హిమబిందు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలం

*నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలమయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. అధికారంలోకి రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపారన్నారు. కుబేరులకు మోదీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు

# నత్తనడకన సాగుతున్న ఆలయ నిర్మాణ పనులు

### మూడేళ్లుగా కొనసాగుతున్న పనులు

### నిలిచిపోయిన నిత్య పూజలు

నడిగూడెం, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

సుదీర్ఘ చరిత్ర కలిగిన నడిగూడెం శ్రీ సారంగేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కాకతీయుల కాలంలో ఆలయాన్ని నిర్మించారు. ముందుగా సారంగేశ్వర చెరువు కట్ట పక్కన ఆలయాన్ని నిర్మించి నిత్య పూజలు చేపట్టారు. ప్రారంభంలో భక్తులతో ఆలయం ఎంతో కళకళలాడింది. నిత్య పూజలు చేపట్టే ఆలయ అర్చకులకు సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతో గ్రామం వదిలి వెళ్లిపోయారు. ఈ క్రమంలో నిత్య పూజలు నిలిపివేయడంతో 1987 నుండి ఆలయం ఆలనా పాలనా లేక అధ్వాన్న స్థితికి చేరింది. శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శివాలయంలో నిత్య పూజా కార్యక్రమాలు నైవేద్యాలు చేయాల్సి ఉంటుంది. నిత్య పూజకు నోచుకోక ఆలనా, పాలన లేక ఆలయం అధ్వాన్న స్థితికి చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి, సంబంధిత శాఖ మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన దేవదాయశాఖ నూతన ఆలయ నిర్మాణానికి రూ.



50 లక్షలు మంజూరు చేసింది. నడిగూడెం గ్రామ వెలుపల దాత ముందుకు వచ్చి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. 2019లో గ్రామస్తుల సమక్షంలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆ తరువాత కరోనా వ్యాపించడంతో కొంత కాలం పనులు నిలిచిపోయాయి. ఆ తరువాత ఆలయాన్ని కొంత మేరకు నిర్మించి తిరిగి వదిలేశారు. గత రెండేళ్లుగా పనులు నత్తనడకన సాగుతుండడంతో ఆలయం ఎప్పుడు పూర్తి అవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల పర్యవేక్షణ లోపమా అర్థం కాని పరిస్థితి నెలకొంది. గ్రామంలో శివాలయం ఒకటి త్వరగా పూర్తిగావిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. శివాలయం లేకపోవడంతో కార్తీక మాసంలో ఆంజనేయ స్వామి, శ్రీ కోదండరామస్వామి దేవాలయాలకు వెళ్లి అభిషేకాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. శివాలయాల్లో మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. శివపార్వతుల కళ్యాణాన్ని మహా శివరాత్రి రోజున శివాలయాల్లో అత్యంత ఘనంగా వైభవంగా చేపడతారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతాయి. ఈ క్రమంలో ఆలయ నిర్మాణం ముందుకు సాగకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1987 నుండి నిత్య పూజలు ఆలయంలో నిలిచిపోయాయి. నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు కావస్తున్నా పనులు నత్తనడకనే సాగుతున్నాయి. ఆలయం కింద సుమారు 14 ఎకరాల భూమి ఉంది. ఆలయం ఎండోమెంట్ ఆధీనంలో ఉన్నందున సదరు భూమిని కౌలుకు ఇస్తున్నారు. పంటపై వచ్చిన ఆదాయాన్ని అకౌంట్‌లో జమ చేస్తున్నారు. ఆదాయ వనరులు ఉన్నప్పటికీ సక్రమ నిర్వహణ లేకపోవడంతో పాత సారంగేశ్వరస్వామి ఆలయం నిత్య పూజకు నోచుకోక అధ్వాన్న స్థితికి చేరింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు వేగవంతం చేసి మహాశివరాత్రి పర్వదినం నాటికి ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయాలు సాధించాలి



కోదాడ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 55వ వర్ధంతిని సోమవారం పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణస్వామి హైద్రాబాద్ మేయర్‌గా హైద్రాబాద్‌కు మాస్టర్ ప్లాన్ రూపొందించి నగరంపై చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. కృష్ణస్వామిని ముదిరాజ్‌లు ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య, ముసి శ్రీను, సారగండ్ల సత్తయ్య, ముసి మట్టయ్య, వీరబాబు, తేన ధనుంజయ, అల్లి వీరబాబు, గుండ్లపల్లి వెంకన్న, తోకల మల్లూరు, దుర్గ, శీలం మధు, చాపల శ్రీను, మామిడి రామారావు, మామిడి నాగయ్య, వేముల పుల్లయ్య, కొప్పెర వెంకటేశ్వర్లు, అల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేసుకోవడంతో పాటు రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎజాజ్, సందీప్, రవినాయక్, రోషన్, నసీర్, బాజాన్, బాగ్దాద్, కంబాల ప్రసాద్, విజయ్, అలీభాయ్, కర్రి సుబ్బారావు, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ్‌దుర్గ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండ రోడ్డులో శ్రీ విజయదుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించి మాట్లాడారు. నిరుపేదలు ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకున్న వారికి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి అందిస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో కూడా ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందించబడుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీ యమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు రోగులకు తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించి నాణ్యమైన మందులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆలకుంట్ల నాగరత్నం, ధనలక్ష్మి శ్రీనివాస్, మారగోని గణేష్, ఎడ్ల శ్రీని వాస్, పూజిత శ్రీను, అవినాష్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి, అనిమళ్ల శివ, ఉదయ్ రెడ్డి, రాహుల్, రాజశేఖర్‌రెడ్డి, కల్లూరి శ్రీనివాస్, డాక్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## 34వ వార్డులో కోతుల పట్టివేత

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

నల్లగొండ పురపాలక సంఘ పరిధిలోని 16, 34, 36 వార్డులలో సోమవారం మంకీ క్యాచర్స్ 76 కోతులను మున్సిపాలిటీ పాలకవర్గం ఆదేశాల మేరకు పట్టుకుని వాటిని జాగ్రత్తగా శ్రీశైలం అడవుల్లో వదిలేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## సిపిఐ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

మునుగోడు, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం రాత్రి సిపిఐ గ్రామశాఖ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి అధ్యక్షతన గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎను్నకున్నారు. కార్యదర్శిగా పుల్కారం ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా పగిళ్ల యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎరుకొండ యాదయ్య, చింతల రమేష్, జీడిమడ్ల నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సురిగి చలపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం



మునగాల, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ, వృద్ధాశ్రమంలో సోమవారం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన కాంపాటి సరోజనమ్మ, సైదులు దంపతుల జ్ఞాపకార్థం సరోజనమ్మ 18వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కాంపాటి గురవయ్య, నాగరాజు, గోపీకృష్ణ, శ్రీనులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, జిల్లేపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు వీరంగం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

పెండ్లి నిర్వాహకులు భారాత్ తీస్తున్న సందర్భంలో అధికార పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు మద్యం మత్తులో కారు వీరంగం సృష్టించి జనాలపైకి దూసుకెళ్లడంతో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని అల్కాపురి కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అలకాపురి కానీలో అదే కాలనీకి చెందిన వధూవరులను భారాత్ నిర్వహిస్తుండగా అదే కాలనీలో నివాసముంటున్న తిప్పర్తి మండలం రామలింగాలగూడెం ముత్తినేని అనూష భర్త టిఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు పెళ్లి నిర్వాహకులపైకి తన కారును దూకించడంతో కారు కింద పడి 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మద్యం మత్తులో ఉన్న నాగేశ్వరరావు కారులో బీర్లు, మద్యం బాటిళ్లు, తాగిన గ్లాసులు కూడా ఉన్నాయి. బాధితులను కాలనీవాసులు స్థానిక లీలావతి ఆసుపత్రిలో చేర్పించిన హుటాహుటిన చికిత్స అందించారు.

## కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన పోలీస్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా సోమవారం 10వ రోజు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షలు కొనసాగాయి. 10వ రోజు నిర్వహించిన పరీక్షలకు 1200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 995 మంది హాజరయ్యారు. వీరిలో 578 మంది అర్హత సాధించారు. జనవరి 4వ తేదీ వరకు అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే



నడిగూడెం, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత, భక్తిభావాన్ని కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా చేపట్టిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. దాతలు, గ్రామస్తులు ముందుకు వచ్చి దేవాలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. పలువురు దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ యాతాకుల వీరస్వామి, ఉపసర్పంచ్ రవి, నాయకులు దేవబత్తిని సురేష్, వెంపటి మధుసూదన్, యలకా నరేందర్‌రెడ్డి, సైదులు, ఫిరోజ్, మొగలగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, భాస్కర్, అనిల్, అశోక్, రవి, తిరపయ్య, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

## ఎరువు అమ్మకం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ప్రజల నుండి సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరు చేసి పట్టణంలోని పానగల్లు రోడ్డులో గల డంపింగ్ యార్డు నందు స్వచ్ఛమైన ఎరువును తయారు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి సోమవారం ఒ తెలిపారు. 5 కెజిల ఎరువు బ్యాగును పట్టణ ప్రజలకు రూ. 65లకు మున్సిపల్ కార్యాలయంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు
# ప్రలోభాలకు లొంగవద్దు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రలోభాలకు లొంగి పార్టీని మారవద్దని, రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కోరారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకుని వారిని ప్రలోభాలకు గురి చేస్తూ భారాసలో చేర్చుకోవడం సరికాదన్నారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టవద్దని, రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని, అధైర్యపడొద్దని పార్టీ శ్రేణులకు ఆయన అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామి, ఉపాధ్యక్షులు మహేష్, దండెం లక్ష్మయ్య, వార్డు సభ్యులు మామిడి నగేష్, నాయకులు షరీఫ్, రుద్రారపు సాయి, శిరస్సు ఇద్దయ్య, ముత్యాలు, ఉమర్, సాయి, గణేష్, చందు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు
# యువకులు దుర్మరణం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన ఘటన మండలంలోని పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెంకు చెందిన కండె సైదులు(31), పిల్లలమర్రికి చెందిన చింత వెంకన్న(30) సూర్యాపేట నుండి హైద్రాబాద్‌కు ద్విచక్రవాహనంపై తెల్లవారుజామున బయలుదేరారు. మండలంలోని పెద్దకాపర్తి శివారులోకి రాగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న టాటా ఏస్ వాహనాన్ని ప్రమాదవశాత్తు వెనుక నుండి ఢీకొట్టారు. దీంతో తీవ్రగాయాలై వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రగాయాలైన సైదులును నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి బంధువుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు్తన్నట్లు ట్రైనీ ఎస్ఐ అనిత తెలిపారు. మృతుడు సైదులు హైద్రాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా వెంకన్న డీమార్టులో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. వీరిద్దరూ రెండు రోజుల క్రితం సూర్యాపేటలో జరిగిన ఓ శుభకార్యానికి వచ్చి తిరిగి సోమవారం తెల్లవారుజామున హైద్రాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్ట పల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనా భాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూ ర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు
# ప్రత్యేక చర్యలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



బాలల హక్కుల పరిరక్షణకు గ్రామంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ వీసం బాబు అన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సర్పంచ్ వీసం బాబు, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ పరమేశ్వరితో పాటు మరో 15 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో 14 ఏళ్లలోపు చిన్నారులందరు బడిలోనే ఉన్నారని, బాలల హక్కుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బాలలపై లైంగిక వేధింపులు జరిగితే ఫిర్యాధు చేయాలని, బాల్య వివాహాలను అరికట్టాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ జిల్లా భాద్యులు రేవతి, పంచాయితీ కార్యదర్శి లింగస్వామి, ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్‌గౌడ్, సూపర్‌వైజర్ రోజా, ఆశా కార్యకర్త బత్తుల ఆమని, సింగిరెడ్డి నర్సిరెడ్డి, గోపిరెడ్డి, రాంరెడ్డి, పాండు, విజయ్, స్వప్న, నవ్య, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## గణిత పరీక్షలో ప్రతిభ కనబర్చిన
# నేరడ విద్యార్థినిలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి గణిత ప్రతిభ పరీక్షలో మండలంలోని నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విదా ్యర్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. ఆంగ్ల మాధ్యమంలో ద్వితీయ స్థాయిలో ఇరగదిండ్ల మాన్యత ద్వితీయ స్థానం, మిర్యాల శ్రీనిధి తృతీయ స్థానం సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## కార్మికుల సంక్షేమం కోసం
# అనేక పథకాలు

**- ఎమ్మెల్యే సైదిరెడ్డి**

*మట్టంపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపె ట్టి అమలు చేస్తుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నూ తనంగా నిర్మించిన భవన నిర్మాణ కార్మికుల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు

తూ బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక ్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర ంతోపాటు దేశంలోకూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేందుకు బిఆర్ఎస్‌గా అవతరించిందని ప్రజలు ఆదరించి రానున్న ఎన్నికలలో అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా సహకరించాలని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ముందుగా మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌సెంటర్ నుండి కోలాట భజనలతో పార్టీ నాయకు లు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి రా ్యలీతో భవన నిర్మాణ కార్మికుల భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, ఎంపిపి ముడావత్ పార్వతి కొ ం డానాయక్, టిఆర్ఎస్ మండలపార్టీ అధ ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం నియోజకవర్గనాయకులు పచ్చిపాల ఉపేందర్, భవన నిర్మాణ కార్మికసంఘం అద్యక్షుడు పులుసు నరేష్, వీరయ్య, కోటయ్య, శ్రీను, వివిధ గ్రామాలకుచెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు పాల్ ్గన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దొడ్డి రాజేష్(25) నల్లగొండలోని ప్రభుత్వ వైద్యశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ప్రతి రోజు నల్లగొండకు వెళ్లి రాత్రికి వచ్చేవారు. రోజు మాదిరిగానే ఉద్యోగానికి వెళ్లిన ఆయన ఆ రాత్రి తిరిగి రాలేదు. గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పొలానికి వెళ్తుండగా గ్రామ శివారులోని జాతీయ రహదారి వెంబడి రాజేష్ మృతదేహం పడి ఉండడాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. గ్రామ శివారులో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని రాజేష్ మృతి చెందినట్లు ఎస్ఐ ఎన్. ధర్మా తెలిపారు. రాజేష్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి
# మాజీ మంత్రి భూమి విరాళం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామ పరిధిలోని తన వ్యవసాయ భూమిని మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డి అయ్యప్ప స్వామి ఆలయానికి భూమిని విరాళంగా ఇచ్చారు. ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలదారులు సోమవారం విరాళంగా ఇచ్చిన భూమిలో భూదాత మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డితో కలిసి భూమి పూజలతో పాటు ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాలధారులు మాట్లాడుతూ స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమినిచ్చిన వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని, అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. దాతలను పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సన్నిధాన గురుస్వాములు రూపని రామచంద్రం, పల్లపు బుద్ధుడు, స్వాములు దోటి సైదులు, బుంగ రమేష్. సోమనబోయిన వెంకన్న, మర్రి నగేష్, పాకాల అశోక్, దండంపల్లి భరత్, పాకాల చిన్న అశోక్, గుర్రం హరీష్, సోమనబోయిన మహేష్, నగేష్, కింద మహేష్, మంత్రి శ్రవణ్, బెలిజ మహేష్, జాల మహేష్, వావిళ్ల మహేష్, గంగాపురం శివప్రసాద్, సాయిరాం, శేపూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం
## మహాసభను విజయంతం చేయాలి

*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త*



ఈనెల 29 నుండి 30 వరకు ఖమ్మం జిల్లాలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర ్యంలో మండలకేంద్రంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ ్య, కడారి లింగయ ్య, మిట్టపల్లి లక్ష్మి, నగేష్, యాకయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి కార్యక్రమానికి 13 పిర్యాదులు

*సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ తెలిపినారు. నేటి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 13 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపినారు. ప్రతి ఫిర్యాదుదారితో మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. సమస్యలపై త్వరగా చర్యలు తీసుకుని బరోసా కల్పించాలి అన్నారు. ప్రజలు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి అని కోరినారు.

# ఎంఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

***తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త***

ఎంఎస్పీ ఆధ్వర్యంలో తిరుమలగిరి తహసిల్దార్ కారా ్యలయం ముందు ఎస్సీ వర్గీకరణ శీతాకాలం సమావేశంలో పార ్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవసా ్థపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం సోమవారం దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్ట్ పార్ీ ్ట ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జ్ కందుకూరి సోమన్న మాదిగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్లు, రాజ్యాంగ ఫలాలను ఎస్సీలలోని 59 ఉపకులాల వారి జనాభానిష్పత్తి ప్రకారం సుదీర్ఘంగా ఎన్నో ప్రజా ఉద్యమాలు, మిలిటెంట్



పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసినా నేటికీ పాల కపక్షం నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అసెంబ్లీ తీర్మానంతో తెలంగాణ రాష్ట్రఅసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాలు ఉన్నా అన్ని ప్రధాన రాజకీయ పార్టీల మద్దతు ఉన్నా గత యుపిఏ ప్రభుత్వం ఎసీ ్స వర్గీకరణ మీద నియమించిన ఉషామెహరా కమీషన్ నివేదిక వర్గీకరణకు అనుకూలంగా ఉందని ఆయన అన్నారు. కానీ నేటి కీ పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించే విషయంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాప్యం చేస్తుంద న్నారు. శీతాకాల సమావేశాలల్లో ఏకగ్రీవ తీరా ్మనంతో బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల ్లయ ్య, జంబూద్వీప జనసమితి రా ్ట్ర కన్వీనర్ పత్తేపురం యాదగిరి, కడెం లింగయ ్య, నాగమ్మ, నాగరాజు, మల్లేష్, మల్లయ్య, సామేల్, మల్లేష్, రోహిత్‌శర్మ, మహేష్, వినోద్, పరుశురాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులకు సన్మానం

***నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త***

నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న ప్రాథమిక కేంద్రాలలో వైద్యాధికారులుగా గత నాలుగున్నర సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి బదిలీపై వెళుతున్న వైద్యాధికారులు అన్నెపురి నాగయ్య, ధీరావత్ హరికిషన్‌లను సోమవారం నేరేడుచర్లలో లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, అధ్యక్షుడు ఎడవెల్లి సత ్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ వైద్యోనారాయణోహరి అనే నానుడికి నిదర్శనంగా నిరుపేదలకు అంకితభావంతో ఉన్నతమైన వైద్యసేవలందిస్తూ ముఖ్యంగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా విపత్తు సమయంలో బాధితులకు మెరుగైన వైద్యసేవలందించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా సిబ్బందిని సమన్వయం చేసుకొని సేవలందించడం అభినందనీయమని పేర్కొనా ్నరు. ఈ కార ్య క్రమంలో లయన్ ్స క్లబ్ మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి,



కందిబండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, లింగబోయిన రామకృష్ణ, నీలా శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, ఈగా నాగేశ్వరరావు, వైద్యసిబ్బంది వి.జయమ్మ, వి.హరికృష్ణసాగర్, జగన్, నర్సయ ్య, సునిత తదితరులు పాల్గొనా ్నరు.

# మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

***తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త***

తిరుమలగిరి మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, డైరెక్టర్లను బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతపెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకుమార్కెట్‌లో ఉన్న సమస్యలను, కార్మికుల సమస్యలను, రైతుల సమస్యలను పరిషా ్కరం చేయ డానికి తన వంతుగా కృషి చేస్తానని చెపా ్పరు. అందరి సహకారంతో అందరికీ కలుపుకొని బాద్యతగా నా ్యయం చేస్తానన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తిరుమలగిరి మార్కెట్ కమిటీని రాష్ట్ర, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ మార్కెట్ కమిటికి బిసి



మహిళకు చైర్మన్ అవకాశం రావడం హర్షణీయమన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం చేసి వారి మన్ననలు పొంది రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమి ్మనేని సతీష్‌కుమార్, డైరెక్టర్లు వేల్పుల లింగయ ్య, బిసి సంక్షేమ సంఘం నాయ కులు గాదరబోయిన లింగయ్య, పయ్యావుల వెంకన్న, చంటి, శ్యాం, నరేష్, కొ త్తగట్టు మల్లయ ్య, పత్తేపురం యాదగిరి, లింగయ్య, ఉపేందర్, మహేష్, ఉపేందర్‌గౌడ్, బ్రహ్మం, పనికెర యాద గిరి, సాంబయ్య, పరుశురాములు, వీరేష్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పది రెట్లు ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు వసూలు చేసిన మాంటిసోరి స్కూల్‌పై చర్యకు కలెక్టర్‌కు ఫిర్యాదు

## జిల్లాలోని పాఠశాలలన్నిటిపై విచారణ చేయాలని కన్స్యూమర్ ఫోరం వినతి పత్రం అందజేత

***రాజాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త***

యాదాద్రి బువనగిరి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు అధికంగా ఫీజులు వసూలు మరియు పరీక్ష ఫీజులు ఎక్కువ మొత్తంలో వసూలు చేయడంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని ప్రైవేట్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సంస్థ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యా లయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన రాజపేట విలేకరులకు వివరాలు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఎగ్జామ్ ఫీజులని పుస్తకాల ఫీజులని డ్రెస్ ఫీజులని ఇలా విద్యార్థులకు తల్లిదండ్రుల నుండి ఎక్కువ మొత్తంలో ఫీజు రూపంలో వసూలు చేస్తూ దండాలు చేస్తున్నారని, నూట ఇరవై ఐదు రూపాయలుగా నిర్ణయించిన పదవ తరగతి పరీక్ష



ఫీజును ప్రైవేటు విద్యాసంస్థలు 1200 రూపా యలు వరకు వసూలు చేస్తున్నారని కలెక్టర్ కి తెలియజేశారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ రాజపేట మంటిస్సోరి స్కూల్స్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రైవేట్ విద్యాసంస్థల తల్లిదండ్రులు మరియు కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సంస్థ వారు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. వెంటనే ఇలాంటి ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసు కోవాలని వారు కోరారు. రాజాపేట మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలపై గత ఆరు నెలలుగా మాంటిసోరి అనే విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరిన వారు ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలు ఎక్కువయ్యాయని ప్రబుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం కాకుండా వారి ఇష్టానుసారంగా వారి ధరలు నిర్ణయిస్తున్నారని దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు చాలా నష్టం చేకూరుతుందని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కన్జుమరైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# బెస్ట్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా సతీష్

***హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త***

హుజూర్‌నగర్‌కు చెందిన డాక్టర్ కామిశెట్టి సతీష్ హైద్రాబాద్ నుండి బెస్ట్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా ఎంపికయా ్యరు. బ్రాండ్‌ఐకాన్ కంపెనీవారు ముంబయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భార్య డాక్టర్ ప్రశాంతితో కలిసి ప్రముఖ సినీనటి శిల్పాశెట్టి కుంద్రా చేతుల మీదుగా ఆల్ ఇండియా గ్లోబల్ బిజినెస్ అవార్డు అందుకున్నారు. పట్టణానికి చెందిన పలువురు గాంధీ హాస్పటల్ వైదు ్యలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా సత్యదేవుని వ్రతాలు

***మేళ్ళచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త***



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, ధనురా ్మస ఉత్స వములు, అఖండదీపారాధనలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, సుద ర్శనం ప్రసాదాచారు ్యలు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భాను కిరణ్ శర్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

***నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త***



తెలంగాణ తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని నల్లగొండ జిల్లా తెలుగుదేశంపార్టీ పార్లమెం టరీ స్థాయి అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య కోరారు. నేరేడుచర్లమండలం వైకుంఠాపురం గ్రామంలో ఈ నెల 21న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ తెలంగాణ తెలుగుదేశ ంపార్టీ నూతన అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చ ంద్రబాబునాయుడు హాజరు కానున్నట్లు తెలిపారు. పెద ్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై జయ ప్రదం చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పచి ్చపాల వెంకన్న, పిన్నపరెడ్డి రాంరెడ్డి, లక్ష్మయ ్య, వెంకన్న త దితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గణిత ప్రతిభ పోటీకి ఎంపికైన నేరేడుచర్ల విద్యార్థి

***నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త***



రాష్ట్ర స్థాయి గణిత ప్రతిభ పోటీలకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బాణోతు విఘ్నేశ్వరి ఎంపికయ్యారు. నేడు సూరా ్యపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలలో తెలుగు మీడియం విద్యార్థులందరిలో ప్రథమ శ్రేణిలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయు లు ఎల్. శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంక టేశ్వరరావు, అన్నపూర్ణ, నర్స కుమారి, పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, నర్సింహారావు, మాధవి, భవాని, కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, స్రవంతిలు అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక

*మునుగోడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో సోమవారం బాలల పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా గ్రామ సర్పంచ్ పగిళ్ల భిక్షమయ్యను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంభం యాదగిరిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సింగపంగ మంగమ్మ, బొందు భాగ్యలక్ష్మి, మేక సునీత, ఆశా వర్కర్ వనం నిర్మల, పంచాయితీ కార్యదర్శిశ మణిపాల్, పగిళ్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జక్కలవారిగూడెంలో బాలల హక్కుల పరిర క్షణ కమిటీ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్, కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మి, రంగమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గోస్కొండ నర్సింహ మృతి పార్టీకి తీరని లోటు

*మునుగోడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని పలివెల గ్రామానికి చెందిన సిపిఐ గ్రామశాఖ సభ్యుడు గోస్కొండ నర్సింహ మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసి గోస్కొండ లింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి గోస్కొండ కృష్ణయ్య, మాజీ ఎంపిపి మాదగోని సాయిలు, మల్లేష్, మారయ్య, యాదయ్య, మాదగోని నర్సింహ, మాదగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి సహకరిస్తా

*శాలిగౌరారం, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గురజాల గ్రామంలో శివాలయం పున:ప్రతిష్ట కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పురాతన దేవాలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, నక్క శంకరమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, కట్ట వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య, తహాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండ్రపోలు పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరీయల్ అందజేసిన దశరధ చారిటబుల్ ట్రస్ట్

*దామరచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మండలంలోని కొండ్రపోల్ పాఠశాలకు సోమవారం దశరధ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.10వేల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బీమ్లానాయక్ మాట్లాడుతూ ప్రతి ఏటాపేద విద్యార్థుల ప్రయోజనం కోసం ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయడం, స్కాలర్‌షిప్‌లు ఇవ్వడంలాంటి పథకాలను 17 సంవత్స రాలుగా నిర్వహించడం అభినందనీయమనా న్నరు. వీటిని వినియోగించుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ వరప్రసాద్, సురేష్‌కుమార్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వాహనాలు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

*సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



జిల్లా పోలీస్ శాఖలో ఉన్న పోలీస్ వాహనాలు, పెట్రో కార్లు, బ్లూ కోట్స్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, హైవే పెట్రోలింగ్ వాహనాలు, ఎస్‌హెచ్‌ఓ వాహనాలను నాణ్యత పరిశీలన లో బాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన వాహనాల ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి వాహనాల యొక్క కండిషను, స్థితిగతులను, నాణ్యతను, సిస్టమ్ మొదలగు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి నెలా పోలీసు వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిపిఎస్ పరికరం అనుసంధానంతో ప్రజాసేవలో పోలీసు వాహనాలను ఉపయోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపినారు. పోలీసు వాహనాలు వినియోగించే విషయంలో వాహనాల యొక్క డ్రైవర్లు పూర్తి బాధ్యత వహించాలని ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే సంబంధిత ఇంచార్జ్ అధికారికి తెలియజేసి వాహనాలను వెంటనే రిపేరింగ్ చేయించుకోవడం చేయాలని డ్రైవర్లకు ఎస్పీ తెలిపినారు. సొంత వాహనాల మాదిరిగా చూసుకోవాలి అన్నారు. వాహనం పూర్తి బాధ్యత డ్రైవర్ల పై ఉంటుంది, ఇతరులకు వాహనాలను ఇవ్వవొద్దు అన్నారు. క్రమశిక్షణతో వాహనాలను నిర్వహించాలని అన్నారు. వాహనాల విషయంలో క్రమశిక్షణ లేకుండా, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన శాఖాపరమైన చర్యలు తప్పవు అని తెలిపినారు.

## కుల వృత్తిదారులకు ఆధునిక యంత్రాలు అందజేత

### అందజేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

*సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



సోమవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆధునిక యంత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కమ్మరి శాలివాహన కులవృత్తిదారులకు 80 శాతం సబ్సిడీతో రాష్ట్రంలో 320 మందికి లబ్ధిదారులకు ట్రైనింగ్ ఇచ్చి ఆధునిక యంత్రాలను అందజేయడం జరిగిందని సూర్యాపేట జిల్లాలో 80% సబ్సిడీతో 8 యంత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్నవమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో మరి ఎక్కడ ఇలాంటి అభివృద్ధి జరగడం లేదని,అన్ని వర్గాల ప్రజలకు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మంత్రి పేర్కొన్నారు, నిరంతర విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ముందుచూపుతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని మంత్రి పేర్కొన్నారు .జిల్లాలోని ఎనిమిది మంది వి ప్రభాకర్, బి కృష్ణయ్య, డి రవీందర్, జి. శ్రీను, పి. శంకర్ ,కే. రమణమ్మ, ఎన్. వెంకటేష్, వి ఎల్లయ్య లకు కుమ్మరి సారే, దీపంతలు తయారీ మిషన్, మట్టితొక్కే యంత్రాలు, గ్లాసులు తయారు చేసే ఆధునిక యంత్రాలు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కమ్మరి సారి పై మంచినీటి కుజాను తయారుచేసి మంత్రి గారికి కానుకగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా అధ్యక్షులు కే రేణు బాబు టౌన్ అధ్యక్షులు సలి గంటి నాగయ్య, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, బీసీ సంక్షేమ అధికారి అనసూయ ,ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సత్వరమే స్పందించాలి

### ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

*సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ప్రజావాణిలో అర్జీదారులు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మట్లాడుతూ ఎక్కువగా భూ సమస్యలపై దరఖాస్తులు అందుతున్నాయని, అర్జీదారులు భూ సమస్యల దరఖాస్తులను ధరణి సైట్ నందు సరైన విధానంలో పొందుపర్చాలని అర్జీదారులు అదనపు కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రఅంగా ఉంచాలని ఆదిశగా అధికారులు చర్యలు చేప ట్టాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖ ధర ఖాస్తులు 21, ఇతర శాఖలకు సంబందించిన 4 మొత్తం 25 దరఖాస్తులు అందాయని తదుపరి చర్యలకై సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడితే అరెస్టు చేయడం దారుణం

*తుంగతుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే ఓరువలేని తెలంగాణ ప్రభుత్వం పోలీసుల చేత అరెస్టు చేయించడం దారుణమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా అన్నారు. సోమవారం కేంద్రంలో మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి దళిత బంధు పథకాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నిరుపేద దళిత కుటుంబాలకు అందించాలని కోరుతూ ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమానికి హాజరుకాకుండా పోలీస్ లు అడ్డుకొని తుంగతుర్తిలో అరెస్ట్ చేయడం సిగ్గు చేటని అన్నారు. దళిత బంధు నియోజకవర్గంలోని నిరుపేద దళితులకు కాకుండ ఒక తెరాస పార్టీ నాయకులకే ఇవ్వడం విడ్డూరం అని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల ముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్‌కు ఉందన్నారు. విద్యార్థులకు సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. దీనివల్ల ఎందరో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ కులాల అభివృద్ధికి కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. కార్పొరేషన్ లోన్లను గత 5 సంవత్సరాలుగా ఇవ్వకుండా దళితులను మోసం చేస్తున్నారని అన్నారు. దళిత పారిశ్రామిక వేతల్లకు చెల్లించవలసిన సబ్సిడీని నేటి వరకు విడుదల చేయటం లేదన్నారు. ఈ సమస్యలపై స్థానిక శాసనసభ్యులు స్పందించడం లేదని దీనికి నిరసనగా పోరాడుతుంటే అక్రమ అరెస్టు లు చేయటం సరి కాదని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మహేందర్, నాయకులు ఉప్పుల లింగన్న, నారాయణదాసు నాగరాజు, కత్తుల నరేష్, నవీన్, మహేష్, రవి, శ్రీకాంత్, మహేష్ ,లతీఫ్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కార్పోరేషన్ లోన్‌ల బడ్జెట్ పెంచాలి

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

మైనార్టీ కార్పోరేషన్ లోన్ల బడ్జెట్ పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జెఏసి తరపున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ కార్పోరేషన్ ద్వారా గత రెండు రోజుల క్రితం మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా సిబ్సిడీ లోన్‌లు కేవలం రూ.50 కోట్లు విడుదల చేయడం దారుణమన్నారు. కానీ ఆ బడ్జెట్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీలు ముస్సిం, పార్సిస్, సిక్, జైన్, బుద్దిస్టలకు ఎంత మాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాబా లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 27,192 జనాభా ఉండగా మొత్తం జిల్లాకు కేవలం 30 యునిట్లు మంజూ చేసి అందులో 21 యునిట్లు రూ.లక్ష, 9 యునిట్లు రూ.2 లక్షలు మొత్తం రూ.39 లక్షలు ఇవ్వడం విచారకరమన్నారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రూ.1000 కోట్లు విడుదల చేసి ప్రస్తుతం ఉన్న జనాబా ప్రాతిపధికన లోన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



భువనగిరి ముస్లిం జేఏసి నాయకులు హాఫీజ్ వసీమ్, జావిద్ ఖాద్రి, ఎండి.అతహార్, సమి అక్తర్ మోయినుద్దిన్, ఆబిద్ అలీ, హమీద్ పాషా ముజీబ్, సలావుద్దిన్ మజహర్, అవేస్ చిస్తీ, ఇంతియాజ్, ఇస్తియాక్, సుజాయుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సర్వే నిలిపివేయాలి

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

ఆర్ఆర్ఆర్ సర్వే నిలిపివేయాలి కోరుతూ భూములు కోల్పోతున్న రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ భువనగిరి మండలంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న పంట పొలాలు, వ్యవసాయ భూముల మీదుగా ఆర్ఆర్ఆర్ రోడ్డు రావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి వివరణ ఇవ్వకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని నిర్బంధంగా సర్వే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. సర్వే పనులను ఆపి రైతులను న్యాయం చేయాలని రోరారు. సర్వే చేసే ముందు తమ అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పలె ల్లర్ల యాదగిరి, అవిశెట్టి పాండు, ఎలిమినేటి మధుసూదన్‌రెడ్డి,



ఆంజనేయులు, జ్యోతి, లక్ష్మి, మహేష్, ఐలయ్య, శ్రీకాంత్, వైకుంఠం, శంకర్ గౌడ్, పాపమ్మ, కౌసల్య, పద్మ, రేఖ, వనజ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

జెడ్పి కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి చేతులమీదుగా సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి నిర్వహించారు. వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన ముత్తయ్యకు రూ.25 వేలు, చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటంకు చెందిన పి.యాదగిరి రూ.18 వేలు, భువనగిరి మండలం తిమ్మాపురం గ్రామస్తులు బాగ్యమ్మకు రూ.45 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పిటిసి సుబ్బారు బీరుమల్లయ్య, సీనియర్ నాయకులు చెరుకు వివయ్య గౌడ్, చౌటుప్పల్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెనగోని అంజయ్య, మాజి పిఏసిఎస్



చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజి వైస్ ఎంపిపి మోడెపు శ్రీనివాస్ గౌడ్, కేతావత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

యాదాద్రి జిల్లా రిటైర్ ్డ పెన్షనర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో పెన్షనర్ల దినోత్సవాని ్న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విశ్రాంత ఉద్యోగులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ సమావేశానికి టిపిపిఆర్‌పిఎ ఉపాద్యక్షులు కాచరాజు జయప్రకాష్ అధ్యక్షతన కాచరాజు మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏ.కృష్ణమూర్తి మాట్లాడుతూ డాక్టర్ డిఎస్ నకార పెన్షన్ రావడానికి కారకులని మరియు పితామహులు అన్ని కొనియాడారు. సుప్రింకోర్టులో పేన్షన్ మంజూరికై కేసు వేసి సాధించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదరి ్శ బొమ్మకంటి బాల్‌రాజ్ మాట్లాడుతూ పెన్షనర్లు ఆరోగ్యరిత్యా అనారోగ్యాలకు గురవుతున్నారని కార్పోరేట్ హాస్పిటల్స్‌లో హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాచరాజు మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేదిన పెన్షన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.బిక్షపతి, సిఈ రామనర్సయ్య, డికె యాదగిరి, కల్లెం సత్తయ్య, ఎండి.జాని




మోయినుద్దిన్, ఏ.లక్ష్మణాచారి, జి.జగన్, పి.రాజయ్య, పోలి శంకర్‌రెడ్డి, మాటూరి బాలేశ్వర్, కె.అంజయ్య, గులామ్ మహ్మద్, సిరాజుద్దిన్, డి.పార్వతమ్మ, శకుంతల, పాశ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం

**వలిగొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

పట్టణానికి చెందిన ముత్తస్వామి కొద్దిరోజుల క్రితం మృతిచెందగా వలిగొండ హెల్పింగ్ సౌజన్యంతో సమకూర్చిన రూ.14 వేల ఆర్ధిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లింగస్వామి, ఎక్కిల్ల దేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా పేద క్రైస్తవ ప్రజలకు విందుబోజనాలు

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక రావిభద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఫిస్ట్ కార్యక్రమాన్ని ప్రభుత్వపరంగా నిర్వహించి పేద క్రైస్తవ ప్రజలకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, జిల్లా మైనార్టీ అధికారి యాదయ్య, కౌన్సిలర్లు పంగరెక్కల స్వామి, దళిత ఐక ్య వేధిక అద్యక్షులు బట్టు రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**



మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సల్ల లక్ష్మి మృతిచెందగా సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షులు సామల వెంకటేశం కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ ప్రదాన కార్యదర్శి పోల ప్రవీణ్‌కుమార్ గౌడ్, యూత్ గ్రామశాఖ అధ్యక్షులు మదుర వినోధ్, సల్ల పాండు, మచ్చ వెంకటేశ్, కాలియ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పేద ముస్లిం మైనార్టీలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. గతకొద్ది కాలంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేద ముస్లిం మైనార్టీలకు డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయాలని, ప్రభుత్వం పేదలకే డబుల్ బెడ్ రూంలు ఇస్తామని సిద్దిపేట, గజ్వేల్‌లో తప్ప రాష్ట్రంలో ఎక్కడా డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూంలను పేద ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మజహర్, కౌన్సిలర్ ఎండి.సలావుద్దిన్, నాయకులు ఎండి.ఆబేద్ అలీ, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్ చిస్తీ, కొడారి వెంకటేశ్‌లు పేర్కొన్నారు.

## బొమ్మలరామారం మండలానికి అంబులెన్స్ సౌకర్యం

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**



స్థానిక జెడ్పి కార్యాలయంలో జనరల్ ఫండ్ నుండి బొమ్మలరామారం మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించి జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, బొమ్మలరామారం ఎంపిపి చిమ్ముల సుదీర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, సోలిపేట సర ్పంచ్ నవీన్, బొమ్మలరామారం ఉపసర్పంచ్ భరత్, కట్ట శ్రీకాంత్, మల్లేశ్, డాక్టర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మాయిపల్లిలో ప్రభుత్వ భూమిని గుర్తించాలి

*భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

పట్టణంలోని 11వ వార్డులోని బొమ్మాయిపల్లి పరిధిలో గల ప్రభుత్వ భూమిని గుర్తించి ఇంటి నివాస స్థలాలను కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. పురపాలక సంఘం 11వ వార్డులో సర్వే నెం.118లో రెండు ఎకరాల 88 సెంట్ల ప్రభుత్వ భూమి గత 25 సంవత్సరాలుగా ఖాళీగా ఉందని, ఇట్టి భూమిలో స్థానిక నిరుపేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసి పట్టాదారులకు భూమి కేటాయించలేదని మరికొంత స్థలంకూడా ఖాళీగా ఉందని, అందులో 100 మంది నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు అనువుగా ఉందని, ఇండ్లు నిర్మించి మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు వస్తువుల అభిలాష్, ఉప్పుల శాంతికుమర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చింతల మల్లేశం, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, గ్రామ పార్టీ నాయకులు దాసరి మారయ్య, బద్దం వెంకట్‌రెడ్డి, షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

*గుండాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ బృతి ఏకకాలంలో రుణమాఫి చేయడంతో పాటు అర్హులైన వారందరికీ దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు దళితులకు మూడె ఎకరాల భూమిని పంపిణి చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో కాషాయజెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. సమీష్టిపోరాటంలో రాష్ట్రప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదామన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా వ్యవసాయ రైతాంగానికి విద్యుత్‌ను సరఫరా చేయాలని, ఇందులో వైఫల్యం చెందితే త్వరలోనే బిజెపి మండల కమిటి ఆద్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప, నాయకులు బబ్బూరి సుధాకర్, వివాకర్‌రెడ్డి, ఋషిగంపల పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

ఇటీవల మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో చనిపోయిన బైరపాక బొందయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆద్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదకాలంలో నిరుపేదలను అక్కునచేర్చుకోవడానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆర్థిక సహాయం అందించేందుకు సహకరించిన ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరిగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలూరి రాంరెడ్డి, ఎంపిటిసి కెమిడి అనితా రవికుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ పాలడుగు అయిలయ్య, నాయకులు కెమిడి కృష్ణవేణి సోమయ్య, సుంచు యాదగిరి, చంద్రకళ, కొండయ్య, రాంచంద్రు, మల్లయ్య, శోభ సుధాకర్‌రెడ్డి, అంజనేయులు, వీరయ్య, నర్సయ్య, ఎల్లయ్య, యాదగిరి, నవీన్, నాగేష్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇండ్లు మంజూరు చేయాలి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటి ఆద్వర్యంలో అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం కొరకు రూ.3 లక్షలు ఇవ్వాలని తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాధించిన వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షలు మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతీ పేదవాడికి ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా వ్యక్తిగత ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని అన్నారు. ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన పేదలకు రూ.3 లక్షలు మంజూరు చేయాలని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు కూడా ఇవ్వాలని లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, మండల కమిటి సభ్యులు బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అరికట్టాలి

*చండూరు,19డిసెంబర్, ప్రభాతవార్త:*

పట్టణంలోని ఉడుతాలపల్లి గ్రామ పంచాయితీలో సర్పంచ్ అలివేలు కొరిమి అధ్యక్షతన సోమవారం బాలల పరిరక్షణ కమిటి ఏర్పాటు చేశారు. ఈ కమిటి సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవద్దని, అదేవిదంగా బాల్యవివాహాలను నిర్మూలించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేయాలని, ఎవరైనా దత్తత తీసుకోవాలంటే చట్టపరంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంట తులసయ్య,గ్రామ పంచాయితీకార్యదర్శి, అంగన్వాడి టీచర్లు శారద, శైలజ,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, హెచ్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్, విఏవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు దొంగల అరెస్టు

*భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*



నవంబర్ నెల మరియు డిసెంబర్ 3వ తేదిన రాయగిరిలోని మల్లికార్జున వర్క్‌షాప్‌లో గుర్తుతెలియని దొంగలు రూ.లక్ష విలువగల వస్తువులను దొంగిలించగా షాపు యజమాని తిరుమల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమ్యాండు పంపించారు. ఔషపురం గ్రామానికి చెందిన ప్రసాద్, నర్సింహా, రవిలు, దొంగతనానికి పాల్పడ్డారని గుర్తించి వారిని అరెస్టు చేసి వారి నుండి రూ.లక్ష 10 వేలు నగదు, టాటాఏసి వెహికిల్, క్వాలిస్ వెహికిల్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకట్‌రెడ్డి దొంగలను పట్టుకున్నారు. రూరల్ పిఎస్ కానిస్టేబుల్స్ ఐన చెన్నకేశవ్, నరేందర్‌లను అభినందించారు.

## ఆటో చోరిని చేదించిన పోలీసులు

*భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*



పట్టణంలో పహడినగర్‌లోని ఇంటిముందు నిలిపి ఉన్న ఆటోను ఎత్తుకెళ్లిన చోరి కేసును చేధించినట్లు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, క్రైమ్ ఎస్సై వెంకటయ్యలు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15న పహడినగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ సయ్యద్ వహీద్ ఆటోను రాత్రి ఇంటిముందు నిలిపి ఉంచాడు. మరుసటి రోజు ఆటో కనిపించకపోవడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు విచారణ చేయగా ఆటోను దొంగిలించింది. పహాడినగర్‌కు చెందిన పాత నేరస్తుడు మహ్మద్ జమాల్‌గా గుర్తించి సోమవారం ఆటోను తీసుకుని హైదరాబాద్ వైపు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆటోను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఎస్సై బి.వెంకటయ్య, కానిస్టేబుళ్లు కొండారెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

*భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*



పాడి రైతులకు చందుపట్ల పిఏసిఎస్ ఆద్వర్యంలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని పిఏసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మినర్సింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బండసోమారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన గోదాములో ఎరువుల అమ్మకాలు, సేల్ స కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ అంగడి బాలమ్మ, గందమల్ల వెంకటేశ్వర్లు, నల్ల లక్ష్మి, బూర్గు సౌజన్య, లక్ష్మారెడ్డి, పెద్దింటి మల్లారెడ్డి, గ్రామసర్పంచ్ నానెం పద్మా కృష్ణగౌడ్, సిఈఓ దంతూరి నర్సింహా గౌడ్, సంఘ సిబ్బంది నల్లమాస రాములు, జి.నాగరాజు, జి.సత్తయ్య, ఎస్‌డి అనీల్, జి.నాగార్జున తదతరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందన

*వలిగొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*



జాతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్టులో మండలస్థాయిలో ప్రథమ స్థానం, జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఏ.అభిరాంనందన్‌ను అధికారులు, పాఠశాల ఉ పా ద్యా యులు, యాజమాన్యం సో మ వారం సన్మానించారు.

# దళితబంధు పథకాన్ని అమలు చేయాలి



***వలిగొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :***

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళితబంధు పథకంలో లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గురి_ంచి నిజమైన పేదలకు ఇవ్వాలని, అదేవిధంగా 3 లక్షల నిర్మాణ పథకాన్ని గ్రామంలో ఇల్లులేని, ఇంటి స్థలం కూడిన లబ్ధిదారులకు గ్రామసభల ద్వారా ఎంపిక చేసి మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజ్, జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సుర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన దళితబంధు పథకంలో లబ్ధిదారులను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా తమ అనుయాయులకు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నిజమైన పేదలు న్యాయం జరిగే విధంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షలు కేటాయిస్తున్నామని చెప్పిన్న విషయంలో గతంలో ఇందిమ్మ ఇండ్లలో సగం ఆగిపోయిన ఇండ్లను చేర్చారని అదేవిధంగా పేదలను గుర్తించి ప్రజలందరి సమక్షంలో ఎంపికలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కల్కూరి రాంచందర్, మండల కమిటి సభ ్యలు కొండె కిష్టయ్య, కౌండె సురేష్, కర్నకంటి యాదయ్య, కందాడి సత్తిరెడ్డి, కల్కూరి ముత్యాలు, బీమనబోయిన జంగయ్య, దొడ్డి బిక్షపతి, గ్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, గుండెపురి నర్సింహ, సల్ల అయిలయ్య, తుమ్మల సంజీవరెడ్డి, మామిడి సురేష్, సాయిరెడ్డి, అంజయ్య, మురళికృష్ణ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీప్రజలందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

***నల్లగొండఅర్బన్,19డిసెంబర్, ప్రభాతవార్త:***

నికరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ప్రజలందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు.సోమవారంజిల్లా అదనపు కలెక్టర్ బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 2వేల ధరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలు,ధళితులకు ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామి నిలబెట్టుకోవాలనిడిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 9ఏండ్లు పూర్తి అవుతున్నా నియోజకవర్గంలో 9ఇండ్లుకూడా ఇవ్వలేదని కేంద్రంనుండి రాష్ట్రానికి ఇండ్లకోసం నిధులు మంజూరు చేయించుకుని జిల్లాలో ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే అర్హులందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, లేదా ప్రతి ధరఖాస్తుదారునికి బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 23న నకిరేకల్‌లో పదెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ,అదేవిదంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా కమిటి నాయకులు కొమ్ము రామదాసు,జిల్ల డాకయ్య, వెన్నమల్ల మహేష్, నగేష్, కటిపెల్లి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలలో రాణించాలి

***చిట్యాల,19డిసెంబర్,ప్రభాతవార్త:***



యువకులు అన్ని రంగాలలో రాణించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రాత్రి చిట్యాలలో ఏర్పాటు చేసిన రెడ్‌బకెట్ బిర్యానిసెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి,వైస్‌చైర్మన్ కూరెల్ల లింగస్వామి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పాలబిందెల శ్రీనివాస్, కూరెల్ల శ్రీనివాస్,తదితరులుపాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను పరిష్కరించాలి

***డిండి, డిసెంబర్ 19 ప్రభాతవార్త***



రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని దేవరకొండ డిఎస్‌పి నాగేశ్వరరావు పోలీస్‌సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన డిండి మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు క్లియరెన్స్ చేసే దిశలో ముందుకు పోవాలని సూచించారు. సిసి కెమెరాలను పరిశీలించి తగు సలహాలు,సూచనలు అందజేశారు.జాతీయ రహదారులపై ప్రతి రోజు రాత్రి సిబ్బంది విధిగా పెట్రోలింగ్ చేయాలన్నారు. డిఎస్‌పి వెంట సిఐ పరుశురామ్, ఎస్‌ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బతండ సర్పంచిగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన కరంటోతు లక్ష్మా



***డిండి, డిసెంబర్ 19 ప్రభాతవార్త***

డిండి మండలంలోని దుబ్బతండా సర్పంచిగా తిరిగి మాజీ సర్పంచి కరంటోతు లక్ష్మా సోమవారం తిరిగి పదవీబాధ్యతలు చేపట్టారు. కాగా సర్పంచి లక్ష్మా గతంలో వీరబోయినపల్లికి చెందిన సర్వేనెంబర్ 81లో ఒక ఎకరం భూమిని విక్రయించారన్న ఆరోపణలపై అడిషనల్ కలెక్టర్ విచారణ నిర్వహించి ఆరుమాసాలపాటు సస్పెన్షన్ విధించడంతో ఉపసర్పంచికి సర్పంచి బాధ్యతలను అప్పగించారు. దీనిపై సస్పెన్షన్‌కు గురైన సర్పంచి లక్ష్మా హైకోర్టుకు వెళ్లడంతో కోర్టు స్టే విధించడంతో సోమవారం ఆయన ఉపసర్పంచి నుంచి సర్పంచిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## వినీత వివాహానికి హాజరై ఆశీర్వదించిన కరుణాకర్‌రెడ్డి

***వేములపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:***



మొల్కపట్నం గ్రామానికి చెందిన పెరెల్లి పద్మశేఖర్ కుమార్తె వినీత వివాహానికి వేములపల్లి మాజీ ఎంపీపీ నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి హాజరై ఆశ్వీరదించి గ్రామ కళ్యాణలక్ష్మి కానుకగా రూ.6116 అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందులు జానకీరాములు, కానుగు రాములు, బారి లింగయ్య, పందుల సైదులు, జెర్రిపోతుల హరీష్, నెమ్మోజు వంశీ, వల్లమళ్ల శేఖర్, కందిమళ్ల సుగుణమ్మ, ఉగ్గిడి పావణి, కందిమళ్ల ఉమ్మ, బొమ్మగాని అనసూర య్య, మల్లికంటి నామ్మ, బోల్లేపల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.

## బంగారుగడ్డ ప్రీమియం లీగ్‌కు సన్నాహాలు

***చండూరు,19డిసెంబర్, ప్రభాతవార్త:***

చండూరుమండలం బంగారుగడ్డ గ్రామంలో ప్రీమియం లీగ్ సీజన్ 3ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 25వ తారీఖున ప్రారంభం కానుంది.ఆందుకుగాను ఆర్గనైజర్లు ఆట స్థలాన్ని పర్యవేక్షించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 75వేలు, 2వ బహుమతి 50, మూడవ బహమతి25 వేలుగా నిర్ణయించడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు ఉపయోగించుకోవాల్సిందిగా వారు కోరారు.ముఖ ్యంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకుగత 3 సంవత్సరాలుగా ఇక్కడ నిర్వహించడం జరుగుతోందని, గ్రామీణ క్రీ డా కారులు జిల్లా స్థాయిలో పాల్గొనేలాఈటోర్నమెం పయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ మాదగోని అరుణ్‌గౌడ్, మాదగోని నాగార్జునగౌడ్,బోయపల్లి రమేష్, పల్లె నరసింహ, మాదగోని అ వి నా ష్,తీగల అరవింద్, సుంకరి సతీష్, సుంకరి తరుణ్, సుంకరి సాయి, మాదగోని రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం

***పెద్దఅడిశర్లపల్లి,19డిసెంబర్, ప్రభాతవార్త:***

పేద ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బాదిత కుటుంబాలకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆయన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,బిసిసెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్;బొల్లిగొర్ల కొండల్ యాదవ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## సుశీల గోపాలన్ ఆశయాలను కొనసాగిద్దాం

***నల్లగొండఅర్బన్,19డిసెంబర్, ప్రభాతవార్త:***



సమాజంలో స్త్రీల హక్కులకై పోరాడిన ఐద్వాజిల్లా తొలి జాతీయ కార్యదర్శిగా పనిచేసిన ఆదర్శమూర్తి సుశీల గోపాలన్ ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్ వద్ద ఐద్వా జెండా ఎగురవేసి మాట్లాడుతూ లైంగిక వేదింపులు లేని సురక్షితమైన సమాజం రావాలని , అలాంటి పరిస్థితులు కల్పించాలని అన్నారు. మహిళలు ఐఖ్యమై పోరాడాలని అన్నారు. నేటికీ హత్యలు,అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. సుశీల గోపాలం పార్లమెంటు సభ్యురాలిగా , కేరళ మంత్రిగా మహిళలకు సంక్షేమ పథకాలు అందించడానికి తీవ్రంగా స్పందించారని , ఆలాంటి నాయకురాలి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణకార్యదర్శి భూతం అరుణ కుమారి, కునుకుంట్ల ఉమారాణి,గోలి వెంకటమ్మ, సుల్తానా,సాబేరా,అస్రా, బొల్లేపల్లి మంజుల, రాములమ మ్మ, సిరి, మౌనిక,సిహెచ్ శృతి, ఎం. హరిత, ఎన్ పూర్ణిమ, వి.అలివేలు, తదితరులు పాల్గొన్నారు

## కంచర్ల ఎల్లయ్య గౌడ్‌ను పరామర్శించిన చాడ

***నల్లగొండఅర్బన్,19డిసెంబర్, ప్రభాతవార్త:***



బిఆర్ఎస్‌వి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రవణ్ గౌడ్ తండ్రి కంచర్ల ఎల్లయ్య గౌడ్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్‌రెడ్డి వారి నివాసానికి ఎల్లయ్యగౌడ్ చిత్రపటానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు పోలె వెంకటాద్రి,ఎస్‌కె. లతీఫ్, పోలోజు వెంకటాచారి,ఆకుతోట వెంకటేశ్వర్లు, కర్నాటి మల్లేష్, కట్టా శ్రీనివాస్,కొండాపురం అరుణ్,అయితగోని సత్యనారాయణగౌడ్,రాజశేఖర్, కిరణ్,పాల్గొన్నారు.

# భూపోరాటాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధమవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపు

*కట్టంగూర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

నాటి వీర తెలంగాణ పోరాట యోధుల అమరుల స్ఫూర్తితో కూలీ భూమి పోరాటాలకు వ్యవసాయ కార్మికుల సిద్ధమవ్వాలని సిపిఎం రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 19వ జిల్లా మహాసభలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంనగర్, వైవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈమహాసభలకు ఆయన ము ఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నూటికి 80శాతం ఉన్న పేదలకు నిలువనీడలేని దుస్థితి ఉం దని, పాలకుల పాలన విధానాలే ఈదుస్థితికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. బురద నుండి బువ్వ తీస్తున్న వ్యవసాయ కూలీలకు కూడు, గూడు, గుడ్డ, విద్యా వైద్యం అందని ద్రాక్షలా తయారయ్యాయని ఎందుకు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వానిదే కారణమన్నారు. హక్కుల కోసం రైతులు, కూలీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. మోడీ తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు రైతాంగం, వామపక్షాలు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాడడం మూలంగా, 750 మంది రైతుల ప్రాణాల బలిదానం ఫలితంగా మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇది రైతాంగ పోరాట విజయమని కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితంగా 2005 లో వామపక్షాల ఒత్తిడితో ఉపాధి హామీ పథకం వచ్చిందని ఫలితంగా గ్రామీణ ప్రాంతాల పేదల వలసల నివారణ జరిగిందని అలాగే పేదలకు కూలీ రేట్లు పెరిగాయని వారిలో చైతన్యం ఈ చట్టం ద్వారానే వచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి యువతకు ఉపాధి లేకుండా చేసిందని నేడు యువత ఆవేదన ఆందోళనల మధ్యన కొట్టుమిట్టాడుతున్నారని, నిరుద్యోగాన్ని పెంచి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ ఈ సంవత్సరం లక్ష కోట్ల నుండి 73 వేల కోట్లకు కుదించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధికి 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డీజిల్, పెట్రోల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేదలపైబారాలు మోపిన మోడి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ అలాగే 2013 లో అప్పటి ప్రభుత్వ కనీస వేతనం జిఓ తెచ్చినా నేటికి సవరణ చేయలెదని, ప్రతి రెండు సం వత్సరాలకు ఒక సారి పె రుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్ల జిఓను మార్చాలని ఉండగా 9 ఏలిన ఎలాంటి మార్పులకు నోచుకోలేదన్నారు. రోజు కూలిఆరువందలు ఇచ్చే విధంగా చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకటరాములు జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొజ్జ చిన్నన వెంకులు, నారి ఐలయ్య, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు. వ్యకాస జిల్లా నాయకులు దండంపల్లి సరోజా, కత్తుల లింగస్వామి, చింతపల్లి బయన్న , లూర్థుమారయ్య, రవినాయక్, పిల్లుట్ల సైదులు, చెరుకు పెద్దులు, వంటేపాక సైదులు, మన్నె బిక్షం, అకుల వెంకట్ రాములు, గుడుగుండ్ల రామకృష్ణ. మురారి మోహన్, కక్కిరేణి రామస్వామి, దండం పల్లి శ్రీను, జాల రమేష్, ఇటికాల సురేందర్, సైదమ్మ, ముక్కు రవీందర్ పాల్గొన్నారు.




# మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం

*కొండమల్లేపల్లి,19డిసెంబర్, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన అందుగుల వెంకటయ్య కుమార్తెకు ఉన్నత విద్యకోసం స్థానిక ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గత సంవత్సరం ఎంబిబిఎస్ సీటు సాధించి హైద్రాబాద్‌లోని ఓ మెడికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తూ, చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి అర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకం కాకూడదని తమ వంతుగా 20వేల రూపాయలను వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు చేతులమీదుగా సోమవారం తన కార్యాలయంలో విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో మరికొంత సహాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొ ండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, ఉపసర్పంచ్ ముడావత్ మంగ్యా నాయక్, కాంగ్రెస్ యువజన నాయకులు చేపూరి కార్తిక్, పెద్దిశెట్టి మహేందర్, రమావత్ సేవానాయక్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ యండి ఖదీర్, నాగేంద్ర, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

## గులాబి జెండా అందరికి అండ

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్

*కొండమల్లేపల్లి,19డిసెంబర్, ప్రభాతవార్త:*

గులాబి జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం శ్రీరామ రక్షఅని , కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలం దేశ్‌ముఖ్ కుంట గ్రామానికి చెందిన 50మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8ఏళ్లుగా కొనసాగుతున్నఅభివృద్ధి కార్యక్రమాలనుచూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరిని సమానంగా చూసేపార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీనే అన్నారు. అందరూ కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని , పార్టీలో చేరినవారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, రైతుబందు అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, జెడ్‌పిటిసి సలహాదారు పసునూరు యుగేందర్ రెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, వాడిత్య దేవేందర్; బొడ్డుపల్లి కృష్ణ, బచ్చనబోయిన ఇద్దయ్య, రామకృష్ణ, పోషమోని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప పడిపూజ



*నల్లగొండటౌన్,19డిసెంబర్, ప్రభాతవార్త:*

పట్టణంలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజామహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాంపాటి శ్రీను, బండారు వెంకన్న. కంజర శ్రీను గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ఉత్సవ విగ్రహానికి అష్టాభిషేకాలు నిర్వహించారు. మేళతాళాలు అయ్యప్ప స్వాములహర్షధ్వానాలు, పాటల మధ్య స్వామివారి పడిపూజమహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు 6వందల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి మురళి, నగేష్, గుమ్మడవెల్లి సుదాకర్, వినోద్ ప్రవీణ్, భారతమ్మ, లక్ష్మి, పావని, రమ్య, అలివేలు, రమ్య ,స్వాతి, నీరజ, రేఖ, గార్లపాటి వెంకన్న, ఒరుగంటి వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల కిషన్, వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి కార్యక్రమానికి 13 పిర్యాదులు



*సూర్యాపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ తెలిపినారు. నేటి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 13 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపినారు. ప్రతి ఫిర్యాదుదారితో మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. సమస్యలపై త్వరగా చర్యలు తీసుకుని బరోసా కల్పించాలి అన్నారు. ప్రజలు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి అని కోరినారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న నల్లగొండ టిఎమ్మార్పీఎస్ నాయకులు

*దేవరకొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం టి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనన్న నాయకత్వంలో తలపెట్టిన దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం నిర్వహించిన ధర్నా లో టిఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ, కొండ్రపల్లి నాగార్జున మాదిగ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 19:

సీఎం కేసీఅర్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం అనుముల మండలం పులిమామిడి, మార్లగడ్డగూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాయలంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి అహ్వానించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నేడుగా నిధులు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఅర్‌ది అన్నారు. గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలందరికి ఎల్లప్పుడు అందడగా ఉంటారన్నారు. పార్టీలో చేరిన వారిలో మాలే లక్ష్మారెడ్డి , నకిరేకంటి లక్ష్మయ్య, చెరుకుపల్లి రజిత, చెరుకుపల్లి చంద్రశేఖర్, నడ్డి వెంకటయ్య, సంధ్ర కోటేష్, ఎర్రబోయిన శంకరయ్య, నడ్డి జానయ్య, సంధ్ర శంకర్, కంనసాటి సురేష్, ఎర్రబోయిన వెంకన్న,



చెరుకుపల్లి ఈదయ్య తదితరులు చేరగా కార్యక్రమలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, సురభి రాంబాబు, యడవల్లి నాగరాజు, రావుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ నాయకత్వంలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ నాయకుడు సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ కానుకగా క్రైస్తవులకు సమకూర్చిన నూతన వస్త్రాలను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల, మతాతలకు అతీతంగా సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నారన్నారు. నేడు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా ప్రజలకు అందించేందుకు బిఆర్ఎస్‌తో దేశ రాజకీయాలను మార్పు చేసే దిశగా సాగుతున్నారన్నారు. తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, డిటి ఇబ్రహీం,



ఆర్ఐ బాణాల రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులున్నారు.

# అర్ధనగ్నంతో హామాలీల నిరవదిక దీక్షలు

చౌటుప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఒను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు సోమవారం నాటికి ఆరో రోజుకు రేరగా, వినూత్నంగా హామాలీలు అర్ధనగ్నంగా మోకాళ్లపై నిల్చుని తమ నిరసన తెలిపారు. పలువురు కార ఇమకులు మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఒను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదిర్శ పగిళ్ల మోహన్‌రెడ్డి,



టంగుటూరి రాములు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు. ప

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో అంజిరెడ్డి థియేటర్ సమీపంలో తిరందాసు రామలింగం-కౌసల్య దంపతుల కుమారులు తిరందాసు వెకంటేశం, తిరందాసు జగన్నాద్, తిరందాసు మహేష్‌లు సోమవారం తమ నివాసం వద్ద బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని భజనలు, పాటలతో మహాపడిపూజ సన్నిదానంలో ఆనందంగా గడిపారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గురుస్వాములు శంకర్, రాము, కాంశెట్టి భాస్కర్, చింతల సాయిలు, తాడూరి పరమేష్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, నాగరాజు, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సుక్క సుదర్శన్, ఉప్పు



ఆంజనేయులు, అంజయ్య, కానుగు బాలరాజు, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఆలె నాగరాజు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

వలిగొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందని ముత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.25 వేల చెక్కును జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి బాధితునికి అందజేశారు. చెరుకు శివయ్య, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



## ముస్లీం మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 19:

ముస్లీం మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని మస్జీద్ ఏ మున్వర మస్జీద్ కమిటీ అధ్యక్షులు అన్వరుద్దీన్ అధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే భగత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. మస్జీద్ ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనం, షాదిఖాన నిర్మాణం ఇతర విషయాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ ముస్లీంల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీ బాధ్యులు డా.జాహెద్, అబ్దుల్, రషీద్, మహ్మద్ రషీద్, బాబ, బ్యాటరీ రషీద్, అసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో దివీస్ నిధులతో ఆర్వో ప్లాంట్లు

చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప _ంగా గ్రామాల అభివృద్ధిలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు అ భి నందనీయమని సర్పంచు మునగాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆరెగూడెం గ్రామంలో దివీస్ యాజమాన్యం రూ.9.73 లక్షల అంచనా వ్యయంతో సమకూర్చిన ఆర్వో ప్లాంటు నిర్మాణ పనులను ఉప సర్పంచు జాల మమతతో కలిసి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజల పక్షాన దివీస్ యాజమాన ్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు జాల మల్లేశం, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు. అదే విధంగా అల్లాపురం గ్రామంలో దివీస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచు కొలను శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించగా, డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద పర్యవేక్షణలో వైద్యులు రవీందర్, వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు బి.గోపి తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులకు ప్రాముఖ్యతనిచి ్చ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజవాణి కార్యక్రమంలో 39 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. రెవెను ్య శాఖ 23, ఎస్సి అభివృద్ధి శాఖ 2, మహిళా శిశు సంక్షేమ శాఖ 3, భువనగిరి మున్సిపాలిటి 2, పోలీస్ శాఖ 2, ఇంటర్మీడియట్ శాఖ, ఎఫ్ఆర్ఓ, ఈడిఎం, పౌర సంబందాల శాఖ, ఉద్యావన శాఖ, నీటి పారుదల శాఖ, గుండాల ఎంపిడిఓ కార్యాలయం ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజవాణి ఫిర్యాదుల స్వీకరణలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, పరిపాలన అధికారి నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు
- విమర్శలు చేయడంతోపాటు చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అభివృద్ధిలో రాజీ పడేది లేదు





చింతలపాలెం డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. గుడిమలా కపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీల నుండి 60 కుటుంబాల వారిని గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పీక్లా నాయక్‌తండా గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారిని గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రంలో అ మలవుతున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశ ప్రజలకు అందాలనే కాంక్షతో సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ జాతీయ పార్టీగా మార్చారన్నారు. దేశాభివృద్ధి సిఎం కెసిఆర్ నాయకత వ్వంలోనే జరుగుతుందని తెలి పారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక పక్కన పరుగులు పెడుతుంటే మరో పక్క ప్రతిపక్షంగా ఉన్న నల్లగొండ ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభివృద్ధికి అడ్డుపడుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సరైన పథకాలు అందలేదన్నారు. అంతేగాకుండా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. ఈ రెండున్నరేళ్లకాలంలో నియోజకవర్గ అభివృద్ధి శరవేగంగా జరుగుతు ంటే సహకరించి సంతోషించాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుఅడ్డుపడటం సరికాదన్నారు. ఇప్ప టికైనా కాంగ్రెస్ పార్టీ వారు బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు మానుకోవాలన్నారు. అనంతరం వజినేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

**సిసి రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన ..**

మండలకేంద్రంలో రూ.10లక్షలతో మంజూరైన సిసి రోడ్ల ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదే విధంగా ముస్లిం స్మశాన వాటిక పనులను ఆయన పరిశీలించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఉసిరికాయల వెంకట్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనా న్నరు. మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను బైక్ ర్యాలీలతో సాదరంగా స్వాగతం పలికారు.

**ప్రమాద బీమాచెక్కు అందజేత...**

మండలపరిధిలోని కిష్టాపుర ం గ్రామంలో గత నెలలో పిడుగుపాటుతో చనిపోయిన షేక్ బాలసైదా కుటుంబానికి సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుని భార్య షేక్ పర్వీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఆపద వచ్చినా ఎల్లపుడు అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ, వైస్ ఎంపిపి పొల్నే డి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు అమీర్‌సాబ్, పప్పుజాన్. మతీన్, సుబ్బారావు, తిరపతి, మైబెల్లి, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## బిసి పొలిటికల్ విద్యార్థి జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులుగా సత్యం గౌడ్ నియామకం

దేవరకొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



బిసి పొలిటికల్ విద్యార్థి జేఏసీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా సురకారపు సత్యం గౌడ్ నియామకమయ్యారు. సోమవారం బీసీ పొలిటికల్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ బీసీ పొలిటికల్ విద్యార్థి జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. బీసీ పొలిటికల్ విద్యార్థి జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం పట్ల బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ రెడ్డి, యువజన జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మల్లేష్ ,రమేష్ గౌడ్, మహేష్ యాదవ్, కోటేష్, పవన్, అంజి , నాగార్జున, గిరి తదితరులు ఉన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

రఘునాథపల్లి, డిసెంబరు19 ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన 12గ్రామ పంచాయతీలతోపాటు శిథిలావస్థకు చేరుకున్న మరోరెండు గ్రామపంచాయతీల భవనాల నిర్మాణంకోసం కృషిచేసిన మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు బొల్లపల్లి మంజుల, శివరాత్రి కొమురయ్య, బక్క యాదగిరి, బానోతు వెంకట్‌నాయక్, పారునంది కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, దొనికెల రమాదేవి, బిర్రు మధు, దుబ్బాక నాగేష్, శివరాత్రి రాజు, శాగ సురేష్, తాళ్లపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని శాఖలవారీగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించి వివరాలు నమోదుచేసి నివేదిక సమర్పించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని అనాననరు. కోర్టుపరిధిలోఉంటే వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ శుక్రవారం లోగా పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేయాలని అన్నారు. సోమవారం నాడు జరిగిన ప్రజావాణిలో 41దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో వారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యల గురించి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల సౌకర్యార్థం అధికారులు సమయానికి రావాల్సిందిగా వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీఓ జి.రాంరెడ్డి, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :

పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ అధ్యక్షతన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్, గణేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికిసీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని 39నూతన జీపీల భవన నిర్మాణాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.7.80కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య ప్రపోజల్ చేసినందుకు గాను ఒక్కొక్క జీపీకి రూ.20లక్షల అంచనా వ్యయంతో మొదటి విడత నూతన జీపీ భవనాలు మంజూరయ్యాయని, అందులో భాగంగా మండలంలోని జిట్టెగూడెం, నమిలిగొండ, చంద్రుతండా, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నమిలిగొండ గ్రామసర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, శివునిపల్లి ఎంపీటీసీ గుర్రం రాజు, నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, మీదికొండ గ్రామ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, నమిలిగొండ గ్రామశాఖ అధ్యక్షులు కోల హరికృష్ణ, మండల నాయకులు తోటసత్యం, మోటప్రభాకర్, జింక భిక్షపతి, గట్టు రమేష్, గాదెరాజు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రఘునాథపల్లి, డిసెంబరు19 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో గ్లోరియస్ గాస్పియల్ మినిస్ట్రీస్ సొసైటీ నిర్వాహకులు దైవజనులు తుడి నతానియేలు ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిసంవత్సరం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తరుపున నిరుపేద క్రైస్తవులకు ఇచ్చే బట్టల గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి సీఎం కేసీఆర్ అన్నిమతాల వారిని గౌరవించి బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నూతన దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మతపెద్దలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

*మునుగోడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

సన్ లైట్ ఆక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియెంట్స్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసేందుకు టిఎస్ ఐపాస్ ద్వారా ఇచ్చిన అనుమతులను భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని, ఫార్మా కంపెనీ ఏర్పాటుతో గ్రామంలోని ప్రజలు వలస వెళ్లే అవకాశం ఉందని ఆ కంపెనీ వదిలే రసాయనాల వలన గాలి, వ్యవసాయ రంగం, తాగు నీరు, మత్స్యకారుల వ్యవస్థ, ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని ఎంపిటిసి భీమనపల్లి సైదులు, నందిపాటి రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్సడే సందర్భంగా ఫార్మా కంపెనీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు కిష్టాపురం, ఇప్పర్తి ఎంపిటిసి భీమనపల్లి సైదులు, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, నందిపాటి రమేష్‌తో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 356, 357/1 నందు సన్‌లైట్ ఆక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ అనుమతి ప్రభుత్వం జారీ చేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని, ఇట్టి నిర్మాణం పూర్తి చేసి కంపెనీ ప్రారంభం



అయినట్లయితే అక్కడ మా గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలు దెబ్బతింటాయన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసే చుట్టుపక్కల వాగు ప్రవహిస్తుందని, ఈ వాగులోని నీటిలో రసాయన కలుషితాలు చేరి కిష్టాపురం గ్రామంలోని పెద్ద చెరువులోకి చేరుతుందన్నారు. దీంతో చెరువులోని మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కంపెనీ వెదజల్లే పొగ వలన గాలి కాలుష్యం ఏర్పడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందంటున్నారు. దీని వల్ల భవిష్యత్‌లో గ్రామంలో నివాసం ఉ ండలేలక గ్రామస్తులు వలస వెళ్లే అవకాశం ఉందన్నారు. మొదట్లో ఇట్టి కంపెనీ వారు అనుమతుల గురించి గ్రామపంచాయితీ కార్యాలయాన్ని సంప్రదించినప్పుడు గ్రామ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రామసభ నందు అనుమతులు ఇవ్వ కూడదని తీర్మానం చేశారని, భవిష్యత్ తరాల వారిని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో వలసలకు తావు లేకుండా పరిశుభ్రమైన వాతావరణంలో నివాసం ఉండాలంటే టిఎస్ ఐపాస్ ద్వారా కెంపెనీ అనుమతులు రద్దు చేయాలన్నారు.

# జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణకు మార్కింగ్

**- విస్తరణ వెడల్పు వ్యత్యాసాలతో దుకాణదారుల ఆందోళన**

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణకు సోమవారం మున్సిపల్ సిబ్బంది మార్కింగ్ ఇచ్చారు.ముని ్సపాల్టీకి ప్రత్యేక నిధుల నుండి రూ.15 కోట్లు మంజూరు కాగా రహదారుల విస్తరణ చేపట్టారు. దానిలో భాగంగా నేడు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వరు్ల ఆధ్వర్యంలో రహదారుల విస్తరణకు మార్కింగ్ ఇచ్చారు. అయితే ఈ రహదారుల విస్తరణకు,రహదారికి ఇరువైపులా 33 అడుగుల చొ ప్పున విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించగా నేడు ప్రాథమిక ఆరోగ ్యకేంద్రం రహదారి నుండి 50 అడుగులకుమార్కింగ్ ఇవ ్వడంతో దుకాణాదారులు ఆందోళన చెందుతున్నారు. రహదారి మొత్తం ఒకేవిధంగా విస ్తరణ పనులు చేపట్టాలని కొంతభాగం 33 అడుగులు, మరికొంత భాగం 50 అడుగులకు రహదారికి ఒకవైపు చొప్పున విస్తరణ పనులు చేపడితే తీవ్రంగా నష్టపోతామని పలు దుకాణాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రహదారి తర్వాత ఒకవైపు 50 అడుగులు, మరొకవైపు 33 అడుగులు తొలగించడానికి మార్కింగ్ ఇవ్వడంతో నష్టానికి గురవుతామని, రహదారి మొత్తం ఒకే విధంగా విస్తరణ పనులు చేపట్టాలని పలువురు దుకాణదారులు కోరుతున్నారు.

# రూ.7కోట్లతో పెద్దగట్టు జాతర అభివృద్ధి

**రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి జగదీష్‌రెడ్డి**

**అట్టహాసంగా పెద్దగట్టు నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం**

*ప్రభాతవార్త డిసెంబర్ 19 సూర్యాపేట*



పెద్దగట్టు జాతర అభివృద్దికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలోని చివ్వేంల మండలం దురాజ్‌పల్లివద్ద గల రెండో అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర వచ్చే ఫిబ్రవరి నెలలో జరగనున్న నేపథ్యంలో సోమవారం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పెద్దగట్టు జాతర అభివృద్దికి రూ.7కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే పెద్దగట్టు అభివృద్ధికి రూ.7కోట్లు నిధులతో అభివృద్ధి చేశామని,శాశ్వత నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేసామని మంత్రి అన్నారు.గత పాలకులు పెద్దగట్టు జాతరను ఓట్ల కోసమే వాడుకున్నారే తప్ప అభివృద్ధిని విస్మరించారని మంత్రి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసామని మంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్నామని ఆయన గుర్తు చేశారు. ఈజాతర సందర్బంగా యాదవులకు త్వరలో రూ.2కోట్లతో చేపట్టబోయే యాదవ భవన నిర్మాణానికి పెద్దగట్టు పరసర ప్రాంతాల్లోనే భూమిని కేటాయి స్తామని మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం ఎంపీ నిధులతో రూ.50 లక్షలతో నిర్మించబోయే కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పెద్దగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోడి సైదులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్‌అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ జాటోత్ లక్ష్మీ మకట్‌లాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జీడి భిక్షం,నెమ్మాది బిక్షం డైరెక్టర్లు జటంగి వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 5నుంచి 9వరకు పెద్దగుట్ట జాతర...**

వచ్చే ఫిబ్రవరి 5నుండి 9వరకు పెద్దగట్టు జాతర వచ్చే ఫిబ్రవరిలో జరగబోయే పెద్దగట్టు జాతర తేదీలను ఆలయ పూజలు ప్రకటించారు. ముందుగా జనవరి 22 వ తేదీన దిష్టి పూజా , ఫిబ్రవరి 05 నుండి 9 వతేది వరకు జాతర నిర్వహన ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 5న కేసారం గ్రామము నుండి దేవర పెట్టె తీసుకొని వచ్చుట, గంపలతో గుడి చుట్టూ ప్రదక్షిణ, 6వ తేదీన బోనాలు సమర్పణ, ముద్దేర పోలు, జాగిలాలు పోయుట, ఫిబ్రవరి 7వ తేదీన గుడి ముందు పూజారులు చంద్ర పట్నం వేయడం, ఫిబ్రవరి 8వ తేదీన పూజారులు నెలవారం చేయుట, తిరిగి దేవర పేట్ట కేసారం గ్రామానికి తీసుకొని పోవుట, ఫిబ్రవరి 9వ తేదీన జాతర ముగింపు మకర తోరణం ఊరేగింపుతో సూర్యాపేటకు తీసుకురావడంతో పెద్దగట్టు జాతర ముగియనుంది.

# ఏపీజీవీబీ బ్యాంకులో డిపాజిట్లపై అధిక వడ్డీలు

*దేవరకొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త*




దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ బుచ్చన్న అన్ని బ్యాంకుల కంటే డిపాజిట్లపై అత్యధిక వడ్డీ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అని దేవరకొండ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ బుచ్చన్న సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ అకౌంట్ గాని ప్రతి ఒక్కరికి వీలైనంత తొందరగా చేయడం జరుగుతుందని అన్నారు. డిపాజిట్లు వీలైనంత తొందరగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వికాస్ 444 రోజుల కాల పరిమితి డిపాజిట్ల పైన 7.6 శాతం వడ్డీ, వికాస్ 777 రోజులకు 8.0 శాతం వడ్డీ లభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చిన్న వ్యాపార దారులు నెలవారీగా పొదుపు చేసుకునే సౌకర్యం కూడా కలదని వీటి పైన కూడా అన్ని బ్యాంకుల కంటే అధిక వడ్డీ చెల్లించడం జరుగుతుందని అన్నారు, భారత్ పి క్యూఆర్ కోడ్ లకు ఏపీజీవీబీ బ్యాంకు యందు సౌకర్యం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మన బ్యాంకులో లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాలపై, గృహ నిర్మాణానికి, వాహన రుణాలు, చిన్న మధ్య తరహా వ్యాపారులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తేనే కొత్త రుణ సౌకర్యం కలదు కాబట్టి ప్రతి ఖాతాదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా బ్యాంక్ అందిస్తున్న ఏటీఎం కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి ఎన్నో లాభకరమైన సేవలు బ్యాంకు అందిస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దు: ఎస్సై నాగభూషణ్ రావు

*మోతె, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఎస్సై నాగభూషణ్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు షీ టీమ్ సూర్యాపేట వారు షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా, మహిళలు, పిల్లల భద్రత పై పోలీస్ కళాబృందం, షీ టీమ్స్ వారు అవగాహన కల్పించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. విద్యార్థులు ఫోనుకు దూరంగా ఉండాలన్నారు. ఇటీవల మహిళలపై లైంగిక వేధింపులు, హత్యాచారాలు పెరిగాయన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100 కి కాల్ చేయాలన్నారు. లేనట్లయితే షీ టీంకు తెలియజేయాలి అన్నారు. పోలీస్ కళాబృందం ఆటపాటలతో విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి సూర్యాపేట షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ పాండు నాయక్, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, జాఫర్, శివరాం, మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, భరోసా సెంటర్ రజిత, సునీత, పోలీస్ కళాబృందం గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ భగవాన్, కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

